తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
22 మార్చి 2024
సంపుటి : 01
సంచిక : 294
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper :
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# మల్కాజిగిరి కొడంగల్ రెండు కళ్ళు

- మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- ఇక్కడ గెలిచేది సిఎం అభ్యర్థిగా గుర్తించాలి
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- మల్కాజిగిరిపై సిఎం రేవంత్ సమీక్ష



తరంగాలు–హైదరాబాద్,

మల్కాజిగిరి, కొడంగల్ తనకు రెండు కళ్లలాంటివని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానం ఎన్నిక అభ్యర్థిది కాదని, ముఖ్యమంత్రిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నేతలతో సీఎం సమావేశం నిర్వహించారు. తనను సీఎంను చేసింది మల్కాజ్ గిరి గెలుపేనని గుర్తు చేశారు. అప్పుడు నాయకులు అమ్ముడు పోయినా కార్యకర్తలను భుజాలపై ఎత్తుకొని మోసి తనను ఢిల్లీకి పంపించారని అన్నారు. 2,964 బూత్ లలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేశారని చెప్పారు. కేసీఆర్ పతనం 2019లో మల్కాజ్ గిరి నుంచే మొదలైందని అన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి -మిగతా 2 లో

## వికసిత్ భారత్ యాడ్‌పై నిషేధం




తరంగాలు–న్యూఢిల్లీ,

బీజేపీ ప్రభుత్వానికి బిగ్ షాక్.. తగిలింది. వాట్సాప్, సోషల్ మీడియాలో వస్తున్న మోదీ వికసిత్ భారత్ ప్రచారాన్ని నిలిపి వేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత... కేంద్ర ప్రభుత్వం స్వయంగా వికసిత్ భారత్ ప్రచారం చేస్తుందని.. ముఖ్యంగా వాట్సాప్ ద్వారా ఈ ప్రచారం తీవ్రంగా ఉందని.. ఇది ఎన్నికల నియమావళికి విరుద్ధం అని.. వెంటనే వాట్సాప్ ప్రచారాన్ని బంద్ చేయాలని ఎలక్షన్ కమిషన్ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వాట్సాప్ ద్వారా బీజేపీ ప్రభుత్వం.. వికసిత్ భారత్ పేరుతో మెసేజులు పంపిస్తుంది.. వికసిత్ భారత్ గ్రూప్ ను అన్ని ఫోన్లకు పంపిస్తుంది -మిగతా 2 లో

## సీఎం కావాలనే ఆలోచన లేదు

- ధరణిపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల
- మంచినీటి సమస్యలు రాకుండా చర్యలు
- ఏక్‌నాథ్ షిండేగా ప్రచారం చేయడం దుర్మార్గం
- పండ్లున్న చెట్టుకే రాళ్ల దెబ్బలు తాకుతాయి: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



6 లో

## కాంగ్రెస్ ఖాతాల స్తంభన ఓ కుట్ర



- ఎన్నికల్లో అడ్డుకునేలా కుట్ర చర్యలు
- కాంగ్రెస్‌పై మోడీ కక్షసాధింపు చర్యలు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే దుర్మార్గం
- ఎన్నికల్లో కాంగ్రెస్ పాల్గొనకుండా చేసే యత్నం
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతల ఆగ్రహం

2 లో



## కాంగ్రెస్‌లో చేరిన ముథోల్ మాజీ ఎమ్మెల్యే

### విఠల్ రెడ్డికి కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్

తరంగాలు–హైదరాబాద్,:పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి వరుస షాకులు తగులుతు న్నాయి. ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీని వీడారు. కొందరు బీజేపీలో చేరుతుండగా మరికొందరు కాంగ్రెస్ లోకి జంప్ -మిగతా 2 లో

## పోలీస్ కస్టడీకి మధుసూదన్ రెడ్డి

### కోర్టుఅనుమతితో విచారించనున్న పోలీసులు



తరంగాలు సంగారెడ్డి,:

అక్రమ మైనింగ్ కేసులో పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడు గూడెం మధుసూదన్ రెడ్డిని పోలీస్ కస్టడీకిఇ అనుమతించారు. మార్చి 15వ తేదీన మధుసూధన్‌ను పోలీసులు ఆరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మధుసూదన్ రెడ్డికి 14 రోజుల పాటు జిల్లా కోర్టు రిమాండ్ విధించింది. దీంతో గురువారం నుంచి అంటే మార్చి 21 వ తేదీ -మిగతా 2 లో

## ఎటూ తేల్చుకోలేక పోతున్న గులాబీబాస్

- పోటీ చేసేందుకు పలువురు విముఖత
- అభ్యర్థుల ఎంపికపై తర్జనభర్జన
- మెదక్ స్థానంలో హరీష్‌ను నిలిపే ఆలోచన



తరంగాలు–హైదరాబాద్,

ఐదు లోక్‌సభ స్థానాల్లో అబ్యర్థుల ఎంపికలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎటూ తేల్చుకోలేక పోతున్నారు. కొందరు పోటీకి విముఖంగా ఉండడం కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో అబ్యర్థుల ఎంపిక ఆలస్యం అవుతోందని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఆయా పార్టీ నేతలు తమ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో బిజీబిజీగా ఉన్నాయి. మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు గానూ పలువురు అభ్యర్థులను ఇప్పటికే ఆయా పార్టీలు ప్రకటించేశాయి. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ మాత్రం లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని తీవ్రంగా శ్రమిస్తోంది. ఇప్పటికే పార్టీ అధినేత కేసీఆర్ ఎంపీ అభ్యర్థుల జాబితాను ప్రకటించేశారు. అయితే ఐదు -మిగతా 6 లో




## కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుంది

- అందుకే సంస్థలు, అధికారులపై విమర్శలు
- బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా విమర్శలు

న్యూఢిల్లీ, .

లోక్‌సభ ఎన్నికలు సమీపించే వేళ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల తూటాల పేలుతున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ నేతలు పరస్పరం ఒకరిపై ఒకరు ఘాటు విమర్శలు చేసుకుంటున్నారు. తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కాంగ్రెస్ పార్టీపై విరుచుకు పడ్డారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం పార్టీని జనాలు పూర్తిగా తిరస్కరించబోతున్నారని జోస్యం చెప్పారాయన. -మిగతా 2 లో



## హైకోర్టులో ప్రభుత్వానికి భారీ ఊరట

- గ్రూప్-1 పై స్టేను ఎత్తివేసిన హైకోర్టు
- తీర్పుతో ఎంపికైన ఉద్యోగులకు స్వాంతన
- తదుపరి విచారణ వారానికి వాయిదా

తరంగాలు–అమరావతి,

హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. 2018 గ్రూప్ వన్ మెయిన్స్‌ను రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. ప్రభుత్వం వేసిన పిటిషన్ విచారించిన హైకోర్టు డివిజన్ బెంచ్ ఇప్పటి వరకు ఎంపికైన ఉద్యోగులు విధుల్లో కొనసాగుతారని -మిగతా 2 లో

# హైకోర్టులో ప్రభుత్వానికి భారీ ఊరట

(మొదటి తరువాయి)

స్పష్టం చేసింది. తదపరి విచారణ వారానికి వాయిదా వేసింది. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష రద్దుపై గురువారం ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై తాత్కాలిక స్టే విధిస్తూ.. ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్నవాళ్లు యధావిధిగా కొనసాగుతారని డివిజన్ బెంచ్ ఊరట ఇచ్చింది.

2018 గ్రూప్ వన్ కింద 167 పోస్టులకి నోటిఫికేషన్ ఇచ్చింది ఏపీపీఎస్సీ. అయితే ఎంపికలో అవకతవకలు జరిగాయని, మూడుసార్లు మూల్యాంకన జరిగిందని కొందరు అభ్యర్థులు ఏపీ హైకోర్టుని ఆశ్రయించారు. మరోవైపు.. హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ మూల్యాంకన రద్దు చేసి ఒకసారి మాత్రమే మాన్యువల్ గా మూల్యాంకన చేశామని వాదనలు వినిపించింది ఏపీపీఎస్సీ బోర్డు. ఇరువర్గాల వాదనలు విన్న సింగిల్ జడ్జి బెంచ్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. మే 26, 2022న ౦ఖఖాఅ ప్రకటించిన ఉద్యోగుల జాబితాను తిరస్కరించింది. దీంతో.. ఆ నోటిఫికేషన్ కింద ఎంపికై ఉద్యోగాలు చేసుకుంటున్న వాళ్లలో ఆందోళన మొదలైంది. అయితే.. ఆందోళన అవసరం లేదని, అభ్యర్థుల ప్రయోజనాలు కాపాడి తీరతామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ తీర్పును ఏపీపీఎస్సీ డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేసింది. తీర్పుపై స్టే విధించాలని కోరింది. ఈ క్రమంలో.. మాన్యువల్గా ఒక్కసారే మూల్యాంకనం చేసిన సీసీ కెమెరా ఫుటేజీలను డివిజన్ బెంచ్‌కు ఏపీపీఎస్సీ సమర్పించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్వర్వులపై హైకోర్టు డివిజన్ బెంచ్ క్షుణ్ణంగా విచారణ జరిపింది. న్యాయస్థానం బెంచ్‌లో సభ్యులైన జస్టిస్ రవినాథ్ తిల్హారి, జస్టిస్ హరినాథ్ ఈ కేసులో ఇరుపక్షాల వాదనలను సమగ్రంగా విన్నారు. అన్ని పరిశీలించిన మీదట సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది డివిజన్ బెంచ్. తదుపరి విచారణ వచ్చేవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో తుది ఆదేశాలు వచ్చేంతవరకు ఉద్యోగులు తమ తమ ఉద్యోగాల్లో కొనసాగుతారని స్పష్టం చేసింది. దీంతో ఉద్యోగులకు ఊరట లభించినట్లయ్యింది. మరోవైపు సింగిల్ బెంచ్ తీర్పు ఇవ్వగానే దానికి నానా వక్రభాష్యాలు జోడించి తప్పుడు ప్రచారానికి దిగింది హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులతో అసత్య ప్రచారాలకు ఫుల్‌స్టాప్ పడ్డట్టయింది. 2018 గ్రూప్-1 కింద 167 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే ఎంపికలో అవకతవకలు జరిగాయని, మూడు సార్లు మూల్యాంకన జరిగిందని కొందరు అభ్యర్థులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ మూల్యాంకన రద్దు చేసి ఒకేసారి మాత్రమే మాన్యువల్‌గా మూల్యాంకన చేశామని ఏపీపీఎస్సీ బోర్డు వాదనలు వినిపించింది. ఇరు వర్గాల వాదనలు విన్న సింగిల్ జడ్జి బెంచ్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో ఆ నోటిఫికేషన్ కింద ఎంపికై ఉద్యోగాలు చేసుకుంటున్న వారిలో ఆందోళన మొదలైంది. ఆందోళన అవసరం లేదని, అభ్యర్థుల ప్రయోజనాలు కాపాడి తీరుతామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ తీర్పును ఏపీపీఎస్సీ డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేసింది. తీర్పుపై స్టే విధించాలని కోరింది. ఈ క్రమంలో మాన్యువల్‌గా ఒక్కసారే మూల్యాంకనం చేసిన సీసీ కెమెరా ఫుటేజీలను డివిజన్ బెంచ్‌కు ఏపీపీఎస్సీ సమర్పించింది. వాటిని పరిశీలించిన డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను మార్చి 27కి వాయిదా వేసింది. ఏపీలో 167 గ్రూప్-1 పోస్టుల భర్తీకి సంబంధించి 2018 మే 26న ఏపీపీఎస్సీ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు మొత్తం 1,14,473 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 80250 మంది అభ్యర్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. వీరిలో పేపర్-1 (జనరల్ స్టడీస్) పరీక్షకు 59,697 మంది అభ్యర్థులు; పేపర్-2 (జనరల్ ఆప్టిట్యూడ్) పరీక్షకు 59,200 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో మొత్తం 8,351 మంది అభ్యర్థులు ప్రధాన పరీక్షకు అర్హత సాధించారు. డిసెంబర్ 12 నుంచి 23 వరకు 'గ్రూప్-1' మెయిన్స్ పరీక్షలను నిర్వహించింది. వీటి ఫలితాలను వెల్లడించి, ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో అభ్యర్థులకి కూడా ఊరట లభించినట్లైంది.

# మల్కాజిగిరి కొడంగల్ రెండు కళ్ళు

(మొదటి తరువాయి)


స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసునుకున్నామని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో మల్కాజిగిరి పార్లమెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. తాను సీఎంగా ఉన్నానంటే.. ఆ గొప్పతనం మల్కాజిగిరి కార్యకర్తలదేనన్నారు. ఆనాడు కొందరు నాయకులు అమ్ముడుపోయినా.. కార్యకర్తలు భుజాలపై మోసి గెలిపించి తనను దిల్లీకి పంపించారని గుర్తు చేశారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజిగిరి. నాటి గెలుపు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసింది. కేసీఆర్ పతనం 2019లో మల్కాజిగిరి నుంచే మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. 100 రోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేశాం. మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిది. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం. మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా.. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కావాలన్నా.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా తుపాను వచ్చినట్లు గెలిచినా.. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఆశించిన స్థాయిలో రాలేదు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం 4 స్థానాలు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేది. అందుకే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో ఇప్పుడు కాంగ్రెస్ జెండా ఎగరాలి. అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ గెలవాలి. హోలీ పండగలోగా అధిష్ఠానం అభ్యర్థులను ప్రకటిస్తుంది. కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాది. ఉదయం 7 గంటలకే నాయకులు బస్తీ బాట పట్టాల్సిందే. ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించుకోవాలి. మల్కాజిగిరి క్యాంపెయిన్ మోడల్ రాష్ట్రమంతా అనుసరించేలా చేయాలి. ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకం. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నిక అభ్యర్థిది కాదు..ముఖ్యమంత్రిది. నా బలం.. నా బలగం మీరే' అని సీఎం వివరించారు. ఈ ఎన్నికల్లో కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత తనదని సీఎం భరోసా ఇచ్చారు. నాయకులు కార్యకర్తలే తన బలం.. బలగమని, ప్రణాళికా బద్దంగా ప్రచారం చేయాలని సూచించారు. ఉదయం 7 గంటలకే బస్తీ బాట పట్టాలని అన్నారు. మల్కాజ్ గిరి మోడల్ క్యాంపెయిన్ రాష్ట్రమంతా అనుసరించేలా ఉండాలన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానంతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలోనూ గెలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మధుయాష్కి గౌడ్, మైనంపల్లి హన్మంతరావు, సునీతా మహేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఖాతాల స్తంభన ఓ కుట్ర

**తరంగాలు-న్యూఢిల్లీ,** : లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్‌ను ఇబ్బందులకు గురి చేసేందుకు కాంగ్రెస్ ఖాతాలను స్తంభింప చేశారని, ప్రధాని మోదీ ఇందుకు బాధ్యుడని కాంగ్రెస్ తీవ్రంగా ఆరోపించింది. ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌పై కక్షసాధింపు చర్యలకు దిగారని మండిపడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జైరామ్ రమేశ్ తదితరులు గురువారం ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ పార్టీని దెబ్బతీసేందుకే ప్రధాని మోదీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని వీరంతా మండిపడ్డారు. ఎన్నికల వేళ డబ్బులేకపోవడంతో ప్రచారం చేసులేకపోతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి పాల్పడుతున్న నేరపూరిత చర్య ఇదని మండిపడ్డారు. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. ఈ రోజుల్లో అకౌంట్లు పనిచేయకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో మీకు తెలుసు. ఎలాంటి లావాదేవీలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్ చేయడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఖర్గేతో పాటు.. ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు మండిపడ్డారు. బీజేపీ అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తమ పార్టీకే కాదని మొత్తం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమన్నారు. ప్రజలు పార్టీ కోసం ఇచ్చిన విరాళాలను వాడుకోకుండా చేయడం అప్రజాస్వామికమన్నారు. ఎన్నికల వేళ ప్రచారం కోసం ప్రకటనలు ఇవ్వలేకపోతున్నాం. మా నేతలను ఎక్కడికీ పంపించలేకపోతున్నాం. విమాన ప్రయాణాలు పక్కనబెట్టండి.. కనీసం రైలు టికెట్లు కొనడానికీ మా వద్ద డబ్బుల్లేవ్ అని రాహుల్ గాంధీ తెలిపారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడం కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమని ఆయన దుయ్యబట్టారు. ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం అనేదే లేకుండా పోయింది. అది అబద్ధంగా మారింది. దేశంలో 20శాతం ఓటర్లు మాకు మద్దతుగా ఉన్నారు. కానీ మేం రెండు రూపాయలు కూడా చెల్లించలేక పోతున్నాం. ఎన్నికల్లో పోరాడకుండా మా సామర్థ్యాన్ని అడ్డుకుంటున్నారు. దీనిపై ఈసీకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని కేంద్రంపై రాహుల్ మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యమే లేదన్నారు. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేస్తే ఎన్నికల్లో ఎలా పోటీ చేయగలమన్నారు. ఎవరిదైనా బ్యాక్ అకౌంట్ మూసివేసినా, ఏటీఎం కార్డు పని చేయకుండా చేస్తే జీవించగలరా.. ప్రస్తుతం తాము ఎన్నికల్లో ప్రచారం చేసే పరిస్థితి లేకుండా బీజేపీ కుట్రకు పాల్పడిందన్నారు. ఎన్నికలకు 2 నెలల ముందు ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌ను ఎన్నికల్లో పోటీ చేయనివ్వకూడదనేదే బీజేపీ ఉద్దేశంగా కనిపిస్తోందని రాహుల్ ఆరోపించారు.

అంతకుముందు సోనియా గాంధీ మాట్లాడుతూ ప్రధానిపై విమర్శలు గుప్పించారు. మా బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను బలవంతంగా లాగేసుకుంటున్నారు. కాంగ్రెస్‌ను ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధాని మోదీ వ్యవస్థీకృతంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఓవైపు ఎన్నికల బాండ్ల వ్యవహారం.. మరోవైపు దేశంలోని ప్రధాన ప్రతిపక్షం ఆర్థిక లావాదేవీలపై దాడి జరుగుతోంది. ఇన్ని సవాళ్ల నడుమ ఎన్నికల్లో మేం సమర్థంగా ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం అని ఆమె అన్నారు. ఎలక్టోరల్ బాండ్లు తీవ్రమైన అంశమని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలిపారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్‌ను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టే కుట్ర కనిపిస్తోందని, కేంద్రం తీరు సరిగా లేదని, కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను బలహీనపరిచే కుట్ర చేస్తున్నారని, కాంగ్రెస్ అకౌంట్లపై ముప్పేట దాడి జరుగుతోందని, అకౌంట్లను ఫ్రీజ్ చేయడమనేది దారుణమైన విషయమని సోనియా గాంధీ మండిపడ్డారు. నిధుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సోనియా ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి వచ్చిన ఎలక్టోరల్ బాండ్లపై దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా బీజేపీకి 56 శాతం నిధులు వస్తే.. కాంగ్రెస్‌కు 11 శాతం ఫండ్స్ మాత్రమే వచ్చాయన్నారు. బీజేపీకి రూ.వేల కోట్ల ఎలక్టోరల్ బాండ్లు ఎలా వచ్చాయని ఆమె ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్‌ల వల్ల బీజేపీ భారీగా లాభపడిందన్నారు. తాము ప్రజల నుంచి న్యాయబద్ధంగా సేకరించిన నిధులను ఐటీ ఫ్రీజ్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అధికార పక్షం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని.. దేశ చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదని మండిపడ్డారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో జరుగుతున్న పరిణామాలు అసాధారణమైనవని, అప్రజాస్వామికమైనవని సోనియా అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ను అర్థికంగా ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతుందని సోనియా గాంధీ ఆరోపించారు. కేంద్రం తీరు సరిగ్గా లేదన్న ఆమె.. కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలిగించాలని కోరారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పరిచే కుట్రలు జరుగుతున్నా యని చెప్పారు. నిధుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సోనియా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల పక్రియ పారదర్శకంగా జరగాలంటే తమ బ్యాంకు ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరారు. అభ్యర్థులకు ఇచ్చేందుకు డబ్బు లేదన్నారు. సమయం చూసి కాంగ్రెస్‌ను దెబ్బ తీస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఎవరు లబ్ది పొందారో దేశం మొత్తానికి తెలుసని మరో కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆరోపించారు. ఇది అత్యంత తీవ్రమైన అంశమని అన్నారు. మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసిందని ఆరోపించారు. అధికార పార్టీ వైఖరి ఎంతో ప్రమాదకరమని అన్నారు. బీజేపీ వేల కోట్ల రూపాయిలు విరాళాలుగా తీసుకుని.. కేవలం మా బ్యాంకు ఖాతాలను ఎందుకు స్తంభింపజేసిందని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు, ఆదర్శాలకు భారత్ పేరు గాంచిందని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన విషయం ప్రజలకు తెలిసిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిష్పక్షపాతమైన ఎన్నికలు తప్పనిసరన్నారు. ప్రతి ఒక్కరికీ సమానమైన అవకాశాలు ఉండాలని ఖర్గే పేర్కొన్నారు. మోదీ పాలనలో భారతదేశ ప్రతిష్ట దిగజారు తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖాతాలను సీజ్ చేయడం ద్వారా ఎన్నికల్లో పోటీకి సంబంధించి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింద న్నారు. ఓ రాజకీయ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డంకులు సృష్టించడం సరికాదని.. ఖర్గే అభిప్రాయపడ్డారు. ఎక్కడ చూసినా బీజేపీ ప్రకటనలే కనిపిస్తు న్నాయి. తమ బ్యాంకు ఖాతాలు స్తంభిపజేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తాము ప్రచారం చేసుకోలేకపోతున్నామన్నారు. పోస్టర్లు వేయించడానికి వీలులేని పరిస్థితులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కల్పిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ప్రజలకు తమకు మద్దతు ఇవ్వాలని అజయ్ మాకెన్ కోరారు. బీజేపీతో సహా ఏ రాజకీయ పార్టీ ఆదాయపు పన్ను చెల్లించనప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 బ్యాంకు ఖాతాలను ఎందుకు ఫ్రీజ్ చేశారని ఆయన ప్రశ్నించారు

# వికసిత్ భారత్ యాడ్‌పై నిషేధం





(మొదటి తరువాయి)

వారం రోజులుగా దేశంలోని ప్రతి ఒక్కరి ఫోన్ లోని వాట్సాప్ కు ఈ మెసేజ్ వస్తుంది. వికసిత్ భారత్ పేరుతో మనకు తెలియకుండానే.. మన వాట్సాప్ లోకి వస్తున్న విషయం అందరికీ తెలిసింది. వికసిత్ భారత్ వాట్సాప్ ప్రచారంలో పలు పార్టీలు ఎన్నికల సంఘానికి కంప్లయింట్ చేశాయి. విచారణలో వాస్తవం అని తేలటంతో.. 2024, మార్చి 21వ తేదీ ఈ మేరకు ఎన్నికల సంఘం.. కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# కాంగ్రెస్‌లో చేరిన ముథోల్ మాజీ ఎమ్మెల్యే

(మొదటి తరువాయి)



అవుతున్నారు. దీంతో కారు పార్టీ ఖాళీ అవుతుందన్న ప్రచారం జరుగుతోంది. తాజాగా బీఆర్ఎస్‌కు చెందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిపోయారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో విఠల్ రెడ్డిని కాంగ్రెస్ లో చేరారు. ఆయన కండువా కప్పి పార్టీలోకి మంత్రి సీతక్క ఆహ్వానించారు. ముథోల్ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా విఠల్ రెడ్డి గెలుపొందారు. 2014లో కాంగ్రెస్ నుంచి గెలుపొందిన విఠల్ రెడ్డి ఆ తరువాత బీఆర్ఎస్ లోకి వెళ్లారు. 2018లో కూడా ఆ పార్టీ నుంచే పోటీ చేసి మరోసారి విజయం సాధించారు. అయితే 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. దీంతో ఆయన తన పాతగూడు కాంగ్రెస్ లో చేరారు. విఠల్ రెడ్డి తండ్రి గడ్డన్న కూడా ముథోల్ నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. గడ్డెన్న మంచి నాయకుడిగా పేరుంది


# పోలీస్ కస్టడీకి మధుసూదన్ రెడ్డి

(మొదటి తరువాయి)

నుంచి మార్చి 23 వరకు మూడు రోజుల పాటు మధుసూదన్ రెడ్డిని పోలీస్ కస్టడీలోకి తీసుకోనున్నారు. ఈ విచారణలో మధుసూదన్ రెడ్డి స్టేట్మెంట్ ని పోలీసులు రికార్డు చేయనున్నారు. ప్రస్తుతం ఆయన కంది జిల్లాలోని జైలులో ఉన్నారు. మధుసూదన్ రెడ్డికి సంబంధించిన సంతోష్ సాండ్ మైనింగ్ కంపెనీని మూసేయాలని ఏడాది క్రితమే అధికారులు నోటీసులు ఇచ్చారు. అప్పుడు రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండడం వల్ల అది సాధ్యపడలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గత ఫిబ్రవరిలో అక్రమ మైనింగ్ పై దృష్టి పెట్టి సంతోష్ సాండ్ మైనింగ్ కంపెనీ తోపాటు ఇదే గ్రామంలోని సర్వే నెంబర్ 738/1 లో ముత్తిరెడ్డి, జెరిపెట్టి వ్డడెర వెల్ఫేర్ అసోసియేషన్, రుద్రారంలోని సర్వే నెంబర్ 132లో మల్లికార్జునరావు క్వారీ, చిట్కుల్ గ్రామంలో సర్వే నెంబర్ 472లో శ్రీనిధి మెటల్ ఇండస్టీ క్వారీలు అక్రమంగా కొనసాగుతున్నట్టు గుర్తించి వాటిపై చర్యలు చేపట్టారు.

# కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుంది

(మొదటి తరువాయి)



ఓటమి భయం పట్టుకుందని, అందుకే భారత ప్రజాస్వామ్యం, ఐటీ, దర్యాప్తు సంస్థలు, అధికారులపై విరుచుపడుతున్నరన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఒక సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు జేపీ నడ్డా. 'కాంగ్రెస్ పార్టీ తన అసమర్ధత, చేతకాని తనాన్ని 'ఆర్థిక ఇబ్బందులు' గా పేర్కొంటోంది. అయితే నిజానికి వారు ఆర్థికంగా దివాళా తీయ లేదు. నైతికంగా, మేధోపరంగా దివాలా తీశారు. ఐటీ లేదా ఢిల్లీ హైకోర్టు అయినా నిబంధనలకు లోబడి ఉంటాయి. అందుకు తగ్గట్టే పన్నులు చెల్లించాలని కాంగ్రెస్ పార్టీని కోరాయి. కానీ ఆ పార్టీ ఎప్పుడూ అలా చేయలేదు' దేశంలో ప్రతి రంగాన్ని, ప్రతి రాష్ట్రాన్ని, చరిత్రలోని ప్రతి క్షణాన్ని అన్ని విధాలా దోచుకున్న పార్టీ ఆర్థిక క్రమశిక్షణ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. ఆర్థిక ఇబ్బందులంటూ చెబుతున్న కాంగ్రెస్ నేతలు జీపు నుంచి హెలికాప్టర్ల వరకు బోఫోర్స్ లాంటి అన్ని స్కామ్ ల ద్వారా దాచుకున్న సొమ్మును తమ ప్రచారానికి వాడుకోవచ్చు. భారతదేశంలో ప్రజాస్వామ్యం అబద్ధమని కాంగ్రెస్ పార్ట్‌టైమ్ నాయకులు అంటున్నారు. 1975-1977 మధ్య కొన్ని నెలలు మాత్రమే భారతదేశం ప్రజాస్వామ్యం కాదని, ఆ సమయంలో భారత ప్రధాని ఇందిరా గాంధీ తప్ప మరెవరో కాదని నేను వారికి వినమ్రంగా గుర్తు చేస్తున్నాను' అని ట్వీట్‌లో రాసుకొచ్చారు జేపీ నడ్డా.

# ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

**-ఖమ్మం అదనపు కలెక్టర్ డి.మధుసూదన్**





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

లోక్‌సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్‌బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ సాధారణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణ పనులు చేయాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ తేది సమీపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్ లకు వస్తారని, అయితే అనుమతి పొందిన వాటిని మాత్రమే ముద్రించాలని ఆయన అన్నారు. పార్టీలు తాము ప్రచురించవలసిన వివరాలకు సంబంధించిన అంశాలను నిర్ణీత ప్రొఫార్మాలలో సమర్పించాలని, అట్టి వాటిని పరిశీలించి అనుమతించడం గాని, తిరస్కరించడం గాని జరుగుతుందని తెలిపారు. పోస్టర్లు గాని, కరపత్రాలు గాని, ఇతర ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్లుగా ధృవీకరిస్తూ ఇచ్చిన డిక్లరేషన్ కాపి రెండు పత్రాలను పబ్లిషర్ నుండి పొందిన తరువాతనే సదరు ప్రింటరు ముద్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రచురించే ప్రచార సామాగ్రిపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్ నెంబర్, ప్రచురణ ప్రతుల సంఖ్య, ప్రచురించే అభ్యర్థి పేరు, చిరునామా వివరాలు తప్పని సరిగా ముద్రించాలని తెలిపారు. ముద్రితమైన ప్రచార సామాగ్రి ప్రతి పై ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్ తో పాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, ప్రింటింగ్ చేయడానికి వసూలు చేసిన మొత్తం (ధర)కు సంబంధించిన వివరాలను సమర్పించాలని ఆయన తెలిపారు. ప్రింటింగ్, పబ్లిషర్ పేరు లేకుండా ఎన్నికల అంశాలతో ముడిపడిన పోస్టర్లు, కరపత్రాలు,ఇతర ప్రచార సామాగ్రిని ముద్రించినా, నిర్దేశించిన సంఖ్యకు మించి ముద్రించినా ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని ప్రజాప్రాతినిధ్య చట్ట ప్రకారం చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. పెట్రోల్ బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులు రోజువారి లావాదేవీల వివరాలు,

డబ్బు లావాదేవీలు జరిపే వారి వివరాలు తెలియజేసి వాటికి సంబంధించిన విక్రయాలు నగదుకు సంబంధించి వివరాలు తెలియాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి మురళీధర్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్ల్ బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి





తరంగాలు న్యూస్ తొర్రూర్

అంగన్వాడి కేంద్రాల్లో అందించే పోస్టాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొర్రూర్ సెక్టార్ అంగన్వాడీ సూపర్వైజర్ శోభ అన్నారు. గురువారం తొర్రూరు ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న ఒకటవ సెంటర్లో పోషణ పక్వాడ్ వారోత్సవాలు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ బాలింతలకు గర్భిణీలకు చిన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో పాలు గుడ్లు పౌష్టికాహారం. బాలామృతం అందిస్తున్నామని తెలిపారు. బిడ్డ ఎదుగుదలకు తప్పనిసరిగా తల్లి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కోరారు. చిరుధాన్యాలు. పాలతో చేసే పదార్థాలు తదితర పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాజ సుకన్య. అంగన్వాడి టీచర్లు లలిత సాంబలక్ష్మి ఫిరోజా ప్రమీల వైద్య సిబ్బంది వెన్నెల ఆశ వర్కర్లు గర్భిణీ బాలింతలు చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ అధ్యక్షుల్లు ఖర్గే ని కలిసిన పెరుమాండ్ల రామకృష్ణ





తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:

ఢిల్లీ లోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తో పాటు ఏఐసీసీ ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ విభాగాల చైర్మన్ కొప్పుల రాజు ను ఎంపీ అప్పరెంట్ డాక్టర్ పెరమళ్ళ రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం ,ప్రజా సంక్షేమం కోసం నిత్యం పని ,ఉద్యోగం, మెడికల్ ప్రాక్టీస్ వదిలి పూర్తి సమయం పార్టీ కోసం కేటాయించామని, అదేవిధంగా నా పై ఎన్నో ఆక్రమ కేసులు పెట్టినా కూడా భయపడకుండా పార్టీ కోసం పని చేస్తున్నానని కావున నాకు వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఖర్గే కి, కొప్పుల రాజు కి కృతజ్ఞతలు తెలిపారు .వరంగల్ ఎంపీ టికెట్ కేటాయిస్తే పార్టీ కోసం పేద ప్రజల పక్షాన నిత్యం ప్రజా జీవితంలో ఉంటానని అన్నారు . సోనియమ్మ ,ఖర్గే , రాహుల్ , ప్రియాంక, కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వేం నరేందర్ రెడ్డి ,పొంగులేటి, సీతక్క, సురేఖ,జిల్లా అధ్యక్షులు ,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , ఎమ్మెల్యే లు నాగరాజు, రేవూరి, గండ్ర, దొంతి , యశస్విని, ఇంచార్జ్ ఇందిరా మీద పూర్తి నమ్మకం ఉందన్నారు.


# పరీక్ష కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



తరంగాలు //భద్రాద్రి పతినిధి //

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. గురువారం పాల్వంచ కేటీపీఎస్ డి ఏ వి మోడల్ స్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణ ను ఆకస్మికంగా సందర్శించి పరీక్ష వ్రాయు విధానము సరళిని పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను జిల్లా కలెక్టర్ చీఫ్ సూపరిడెంట్ లను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీలు జరగకుండా బాధ్యులు పర్యవేక్షించాలని ఇన్విజిలేటర్స్ ను ఆదేశించారు. ఇన్విజిలేటర్స్ ఎటువంటి పొరపాట్లు కు తావు లేకుండా విధులు నిర్వహించాలని ఏదైనా పొరపాట్లు జరిగిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులకు కల్పించే మౌలిక సదుపాయాలు పరిశీలించారు. పరీక్ష హాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు మరియు త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్లు అనుమతించరాదని, పరీక్ష కేంద్రం సమీపంలో ఇటువంటి జిరాక్స్ సెంటర్లో ఉండరాదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ప్రతిష్టంగా అమలు పరచాలని సంబంధిత పోలీసు అధికారులను కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఏ ఒక్కరూ కూడా సెల్ ఫోన్ తో పరీక్ష కేంద్రంలోకి రాకూడదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలించారు. కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, పాల్వంచ తాసిల్దార్ జి. వివేక్ మరియు పాల్వంచ మునిసిపల్ కమిషనర్ స్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ట్రైనీంగ్ కానిస్టేబుళ్ల వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకోవాలి



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

ట్రైన్ కానిస్టేబుల్ నైపుణ్యత మరింత పెంపొందించుకోవాలి అందుకుగాను 9 నెలల శిక్షణ కీలకమైనదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.గురువారం పోలీస్ శిక్షణ కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. శిక్షణలో భాగంగా ఫైరింగ్ రేంజ్ నందు సిబ్బందికి ఇస్తున్న ఫైరింగ్ ప్రాక్టీస్ శిక్షణను పోలీస్ కమిషనర్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు మీరంతా సుదీర్ఘ కాలంపాటు సగర్వంగా అందించబోయే సేవలకు శిక్షణ చాల కీలకమైనదని అన్నారు. ఇందుకోసం కావల్సిన శక్తి సామర్థ్యాలను, నిబద్ధతను శిక్షణలో మేము మీకు నేర్పిస్తామని, మీ లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి అంకితభావంతో ముందుకు వెళ్తూ..పోలీసు శాఖకు పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తారని విశ్వసిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపి గణేష్, ఏసీపీ రవి, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ లు తిరుపతి, అప్పలనాయుడు, నాగులమీరా పాల్గొన్నారు.

# బోన్ క్యాన్సర్ కు చికిత్స ఉంది

**- ఏ క్యాన్సర్ అయినా ఉపశమనం పొందవచ్చు**
**- క్యాన్సర్ స్పెషలిస్ట్, బ్లడ్ డిజార్డర్స్ స్పెషలిస్టు డాక్టర్ హరిష్ కంచర్ల**




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

బోన్ క్యాన్సర్ కు చికిత్స ఉందని, తొలిదశలో నిర్ధారణ చేస్తే క్యాన్సర్లు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సక్సెస్ రేట్లు 90శాతం మించి ఉంటాయని క్యాన్సర్ స్పెషలిస్ట్ యశోద హాస్పిటల్ సోమాజిగూడ వైద్యులు డాక్టర్ హరిష్ కంచర్ల అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో.. బోన్ క్యాన్సర్‌పై విజయం సాధించిన విజేతలతో క్యాన్సర్ సర్వైవర్స్ సమ్మిట్ నిర్వహించారు."క్యాన్సర్‌ల గురించి అవగాహన కల్పించడానికి, 'క్యాన్సర్‌లు పూర్తిగా నయం కావడమే కాకుండా, విజయవంతం అయిన తర్వాత రోగులు సాధారణ జీవితం కొనసాగించవచ్చు అనే వాస్తవాన్ని నొక్కిచెప్పడానికి క్యాన్సర్ సర్వైవర్స్ మీట్‌ను ఖమ్మంలో నిర్వహించడం జరిగిందన్నారు. చికిత్స తర్వాత మనలాగే పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చు అన్నారు. పేషెంట్ సర్వైవర్స్ మీట్ క్యాన్సర్ బారిన పడినవారు ముందుకు రావడానికి, వారిని ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీనియర్ క్యాన్సర్ స్పెషలిస్ట్, హెమటాలజిస్ట్ డాక్టర్ హరీష్ అన్నారు.బోన్ క్యాన్సర్ అనేది టీనేజ్ పిల్లలో ఎక్కువగా వస్తుందని, ఎముక మజ్జ, కార్టెక్స్ భాగాన్ని ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్ అని, ఇందులో ఆస్టియోసర్కోమా, ఎవింగ్స్ సర్కోమా, ఖాండ్రో సర్కోమా అనే రకాలు ఉంటాయన్నారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం వల్ల పూర్తిగా నయం అయ్యే అవకాశాలు గణనీయంగా ఉన్నాయన్నారు. క్యాన్సర్ పరిశోధన చికిత్సలో తాజా పురోగతిని డాక్టర్ హరీష్ వివరించారు. ప్రస్తుత తరుణంలో 2024లో వచ్చే క్యాన్సర్‌లు ఆధునిక కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, బోన్ మ్యారో, ట్రాన్స్‌ప్లాంట్ వంటి అత్యంత అధునాతన చికిత్సలతో నయం చేయవచ్చన్నారు. వాస్తవానికి టార్గెటెడ్ థెరపీలు, ఇమ్యునోథెరపీల ద్వారా ఆరోగ్యకరమైన కణాలను ప్రభావితం చేయకుండా క్యాన్సర్ కణాలను ఎంపికచేసి చంపుతాయని, తద్వారా కొన్ని రకాల క్యాన్సర్‌లకు వ్యతిరేకంగా మరింత విజయం సాధించడంతో పాటు సైడ్ ఎఫెక్ట్స్ తగ్గుతాయన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఎవింగ్స్ సర్కోమాకి ట్రీట్మెంట్ చేయించుకున్న ఖమ్మం నగరానికి చెందిన 8 ఏళ్ల చిన్నారి ఆరోగ్యంగా ఉందన్నారు. పాప విషయంలో ముందుగా చెమొథెరపీ ఇచ్చి సైజ్ తగ్గిన తర్వాత క్యాన్సర్ స్టార్ట్ అయినా బోన్ పార్ట్ కి రేడియేషన్ ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. గత 2 సంవత్సరాలుగా రెగ్యులర్ చెక్ అప్ చేసుకుంటూ ఆరోగ్యంగా వుందని పాప తండ్రి నరసింహరావు పేర్కొన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ఏ క్యాన్సర్ నుండి అయినా ఉపశమనం పొందవచ్చని డాక్టర్ హరీష్ స్పష్టం చేశారు.క్యాన్సర్ స్క్రీనింగ్, క్యాన్సర్ వ్యాక్సినేషన్ గురించి ప్రజలలో అవగాహన తెప్పించడానికి మీడియా ద్వారానే సాధ్యం అవుతుందని తమవంతు కృషి చేస్తున్నామని, క్యాన్సర్ బారిన పడకుండా ప్రజలని అప్రమత్తం చేయాలని కోరుకుంటున్నామన్నారు. విలేకరుల సమావేశంలో ఖమ్మం యశోద ఆసుపత్రి మేనేజర్ శ్రీనాథ్ పాల్గొన్నారు.

# గడప గడపకూ గ్యారెంటీ

**-ఏ కష్టమొచ్చినా ఆదుకుంటాం**
**-ఆపదలో అండగా ఉంటాం**
**-ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి సతీమణి మాధురి**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు గడప గడపకూ అందుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పేర్కొన్నారు. ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆదుకుంటామని,ఆపదలోనూ తామంతా అండగా ఉంటామని, హామీ ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడు, తెల్దారుపల్లి, మద్దులపల్లి, పొన్నేకల్, తల్లంపాడు, కొండాపురం, చింతపల్లి, అరెకోడు తండా, అరెకొడు, అరెంపుల, బారుగుడెం, గొల్లగూడెం తదితర గ్రామాలను గురువారం ఆమె సందర్శించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. చనిపోయిన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన న్యాయం చేకూర్చే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకుంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్, బండి జగదీష్, తమ్మినేని నవీన్, ఏనుగు వెంకట్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మద్ది వీరారెడ్డి, కర్లపూడి భద్రకాళి ,

# హెల్మెట్ వాడకంపై ట్రాఫిక్ పోలీసుల అవగాహన

**-నెంబర్ ప్లేట్ లేని ఆరు వాహనాలపై కేసులు నమోదు**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ఈరోజు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జెడ్ పి సెంటర్ వద్ద శుక్రవారం ఆయన వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా నగరంలో నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న ఆరు ద్విచక్ర వాహనాలపై ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్ , త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో 420/511 మరియు చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నెంబరు ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించని వాహనాలపై దృష్టి సారించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్ల తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రవి, వెంకన్న, సాగర్ పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**-బొడ అనిల్ నాయక్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి .**



తరంగాలు / మహబూబాబాద్

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన సందబోయిన నాగరాజు రైల్వే ఉద్యోగి గత వారం రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నారు, వారి కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయిన డాక్టర్ బోడ అనిల్ నాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి, వారి కుటుంబానికి తమ వంతుగా 25 కేజీల బియ్యాన్ని అందజేశారు, కుటుంబ సభ్యులకు మేమున్నామంటూ భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో అనిల్ సంపత్ సతీష్ అనిల్ సతీష్ ఉమేష్ సిద్దు రాహుల్ యాకూబ్ గణేష్ కృష్ణ మురళి తదితరులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెం మండలం లో ఆధార్ నమోదు కేంద్రం అందుబాటులోకి వచ్చినవి

**-యం ఆర్ ఓ ఆఫీస్ లో ఆధార్ నమోదు కేంద్రాని రి ఓపెన్ చేసిన యం ఆర్ ఓ సలీమ్**

తరంగాలు /కన్నాయిగూడెం



మండలం లో జిల్లా ఈ-డీస్ట్రిక్ట్ మేనేజర్ సామజిక దేవేందర్ ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండలం లో ఆధార్ నమోదు కేంద్రం లేక పోవడం తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అంతే కాదు గర్భిణీ లు చిన్న పిల్లలు వృద్ధులు ఇబ్బంపడుతున్నారని తెలుసుకున్న ఈ డిస్ట్రిక్ట్ సామజిక దేవేందర్ కన్నాయిగూడెం మండలం లో ఆధార్ నమోదుకేంద్రం ఏర్పాటుకు కృషి చేసి మంజూరు జారీ చేయడం జరిగింది కన్నాయిగూడెం మండలం లో ఉన్న ప్రజలు ఇప్పటి నుండి ఉదయం లేచి పక్క మండలకు పరుగులు తీయనా అవసరం లేదని ఈ డీ ఎం దేవేందర్ అన్నారు కన్నాయిగూడెం మండలం లో యం ఆర్ ఓ ఆఫిస్ లో అందుబాటులో ఉంది ప్రజలు అందరు ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని టి ఎస్ డిస్ట్రిక్ట్ విజయ్ అన్నారు ఈ కార్యక్రమం లో రెవెన్యు నిర్వాహకులు ఏ ఆర్ ఐ గణేష్ అపరేటర్ రాము మీసేవ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# యశోదలో ఆధునిక చికిత్సలు విజయవంతంగా మోకాళ్ళ కీళ్ల మార్పిడిలు

**-రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ కీ హెూల్ సర్జన్**
**-ప్రముఖ డాక్టర్ సునీల్ దాచేపల్లి**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అనే అత్యాధునిక పద్ధతుల ద్వారా మోకాళ్ళ అరుగుదల వల్ల వచ్చే నొప్పులను పూర్తిగా తొలగిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నామని హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో డాక్టర్ సునీల్ దాచేపల్లి సీనియర్ ఆర్థోపెడి రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అండ్ కి హెూల్ సర్జన్ అన్నారు. హనుమకొండలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గాంధీ మెడికల్ కాలేజీలో అభ్యసించిన తర్వాత పది సంవత్సరాలు లండన్ లో అత్యాధునిక పద్ధతుల ద్వారా ట్రైనింగ్ పొందడం జరిగింది. మరల 2014లో భారతదేశానికి తిరిగి వచ్చాను. లండన్ లో అభ్యసించిన అత్యాధునిక పద్ధతులు ఇప్పుడు మేము అమలు చేస్తున్నాము. రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అనే అత్యధునిక పద్ధతి ఈ మధ్యకాలంలో వచ్చిన పద్ధతి దానిని పేషెంట్లకు అందిస్తున్నాము. ఇప్పటివరకు అన్ని రకాల ఆపరేషన్ కలిపి 15 వేలకు పైగా చేయడం జరిగింది. దీనిలో (400 ప్లస్) రోబోటిక్స్ సర్జరీలు చేయడం జరిగింది. భారతదేశంలో నేను చేస్తున్న సేవలు గుర్తించి వైటింగ్ టాక్ హాస్పిటల్ లో (మాంచెస్టర్ - యూ.కె) వారు ఆరు నెలలు క్రితం నా సేవలకు కాను స్వర్ణ పథకం అందించారన్నారు. మోకాళ్ళ అరుగుదల అనేది మనము రోజుచూస్తున్నదే దానిని అలా వదిలేస్తే తర్వాత రోజులలో బాత్రూం వరకు నడవడం కూడా కష్టతరం అవుతుంది మనము ఆఖరి రోజు వరకు మన సొంతంగా బాత్రూం వెళ్లగలగాలి ఎందుకంటే వేరొకరి సహాయం తీసుకోవడం అంతగా బాగుండదు కావున ఇపుడ మోకాల్లో అరుగుదలకు పలు రకాల చికిత్సలు వచ్చాయి. రెండు స్టేజులలో ఇంజక్షన్ తీసుకోవచ్చు కానీ ఆఖరి రెండు స్టేజీలలో శస్త్ర చికిత్స మాత్రమే పనిచేస్తుంది. ఎందుకంటే అప్పటికి గుజ్జు మొత్తం పోయి ఇంకా కొత్త గుజ్జు రాదు. చాలామంది శస్త్ర చికిత్స కు భయపడి ఇంజెక్షన్ మాత్రమే వేసుకొని చాలా మోసపోతున్నారు మీరు త్వరగా ఈ మోకాళ్ళ అరుగుదలను కనుక్కొని శస్త్ర చికిత్స చేసుకోవడం మంచిది మొదటి స్టేజీలో ఇంజక్షన్ పనిచేస్తుంది మోకాళ్ళ మార్పిడి అనేది ఇండియాలో చాలా సంవత్సరాల నుండి చేస్తున్నాము కొత్త పద్ధతులు వస్తున్నాయి దానిలో రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అనేది ఒక కొత్త శాస్త్రీయ చికిత్స, దానిలో వేసే పరికరాలు చాలా మార్పులు ఉంటాయి మామూలుగా చేతులతో సర్జరీలు చేసినప్పుడు కొన్నిసార్లు దానిలో యాంగిల్స్ తేడా రావచ్చు అదే రోబోతో చేస్తే కచ్చితంగా సరైన కటింగ్ విధానం బాగుంటుంది ప్రిపరేషన్ చాలా బాగుంటుంది అన్నిటికన్నా ముఖ్యంగా ఫిజియోథెరపీ అంటే అందరికీ భయం కానీ ఇందులో భయపడాల్సింది ఏమీ లేదని డాక్టర్ సునీల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీ చేయించుకున్న పేషెంట్లు మనమ్మ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.






# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని

**-నిర్ణీత కాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశం**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హనుమకొండ నగరంలో వరద ముంపు ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేసింది. అందులో భాగంగా నగరంలోని నయీంనగర్ వద్ద కరీంనగర్ ప్రధాన రహదారి పై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం పరిశీలించారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేసే విధంగా కృషి చేయాలని అధికారులను గుత్తేదారులను ఆదేశించారు. వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.

# నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడండి

**-బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

ఇంజనీరింగ్ అధికారులతో నీటి సరఫరా తీరు పై సమావేశంలో నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు ఆయా డివిజన్ లలో నీటి ఇబ్బందులు తీవ్రంగా ఉన్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడానికి 66 డివిజన్ లలో ప్రతి డివిజన్ కు సూక్ష్మ ప్రణాళిక (మైక్రో ప్లాన్ ) తయారు చేయాలని స్థానికం గా ఉన్న పరిస్థితుల పై అవగాహన ఏర్పరచు కొని తగు పరిష్కార మార్గాలతో సిద్దంగా ఉండాలని,తక్కువ నీరు వచ్చే ప్రాంతాలను (టెయిల్ ఎండ్ )గుర్తించాలని,వేసవి కాలం దృష్ట్యా ఆయా డివిజన్ లలో ఎన్ని చేతి పంపులు ఉన్నాయి? అందులో పనిచేసేవి ఎన్ని? రిపేరింగ్ దశలో ఎన్ని ఉన్నాయో వాటికి సంబందించిన ప్రోగ్రెస్ ఉండాలని 2-3 రోజుల్లో మరమత్తులు చేయించి వినియోగం లోకి తీసుకురావాలని,చివరి పాయింట్ వరకు ఉన్న గృహాలకు నీరు అందించాలని ఇందుకోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలో స్పష్టత ఉండాలని,నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో వాల్వు ల పనితీరు పరిశీలించాలని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర,ఈ ఈ లు శ్రీనివాస్,రాజయ్య డి ఈలు రవికుమార్, సంతోష్ బాబు, సారంగం ,కృష్ణమూర్తి, రంగారావు,దేవానంద్ తదితరులు పాల్గొన్నారు



# రౌడీ షిటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన హనుమకొండ ఇన్స్పెక్టర్

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి



జరగబోతున్న 2024 పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ పిఎస్ పరిధిలో ఉన్న రౌడీ సీటర్లందరినీ పోలీస్ స్టేషన్ పిలిపించి వారికి కౌన్సిలింగ్ చేస్తూ అసెంబ్లీ ఎన్నికల లో ఎవరెవరు బైండోవర్ అయ్యారని,కేసులు ఏమైనా అయ్యాయని అడిగి తెలుసుకుని పార్లమెంటు ఎన్నికల్లో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించిన ఊరుకునేది లేదని,ఆరు నెలల వాయిదా అయిపోయిన వారిని తప్పకుండా బైండోవర్ చేసి తీరుతామని కౌన్సిలింగ్ కు రాని రౌడీషీటర్ల పేర్లు ఐడెంటిఫై చేసుకొని మరోకసారి మీటింగ్ పెడతామని ఈ సందర్భంగా తెలిపినాడు.

## యువ నేతాజీ ఫౌండేషన్

### వాల్ ఫ్యాన్స్,ఎగ్జిట్ ఫ్యాన్,కార్ బాటరీ పంపిణీ




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన ఉప్పుగల్ల అరుణ - నరేష్ రెడ్డి దంపతుల సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్,వరంగల్ లో ఉన్న చిన్నారుల కోసం 10,000 రూపాయల విలువ గల 2 వాల్ ఫ్యాన్స్ ,1 ఎగ్జిట్ ఫ్యాన్ ,1 కార్ బాటరీ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పుగల్ల అరుణ - నరేష్ రెడ్డి,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్,సృజన, జ్యోతి,భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ),ఊరటి రవికుమార్,యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్ లు పాల్గొనడం జరిగింది.

## చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన స్టాటిస్టికల్ సర్వేలెన్సు టీం (ఎస్.ఎస్.టి ) చెక్ పోస్ట్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం తనిఖీ చేశారు.ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న తనిఖీలను గురించి వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్ ఎస్ టి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వాహనాల తనిఖీలను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా చెక్ పోస్ట్ కు నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

## తెలంగాణ ముఖ్యమంత్రి ని

### కలిసిన కుడా చైర్మన్ ఇనగాల



**తరంగాల /హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ సీనియర్ నేత పరకాల నియోజకవర్గం ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నూతనంగా కూడ చైర్మన్ గా నియమితులు అయిన సందర్భంగా గురువారం రోజు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ ప్రధాన సలహాదారు (సీఎం ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి,రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లను మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా ఇనగాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

### విద్యార్థులకు

## ఓటర్ అవగాహనపై సదస్సు




**తరంగాలు/కేసముద్రం/**

గురువారం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో పార్లమెంటు ఎన్నికలు 2024లో భాగంగా స్వీప్ అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ స్వప్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్డిఓ పురుషోత్తం హాజరై 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన వారు 100% ఓటు వేసే విధంగా మీ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పిల్లలకు తెలియజేసినారు, పిల్లల చేత ఓటర్ అవగాహనపై ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ మరియు డ్యాన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దారు దామోదర్ డిఆర్డిఏ డిపిఎం రాజు ఏపి మ్ రాజీర్, సీసీ వెంకటనారాయణ అశోక్ పాల్, శ్యాము టీచర్లు హాజరైనారు.

# రైతాంగం అభివృద్ధి పై చర్చకు సిద్ధమా

**-రైతాంగం ను ముంచిందే బి.ఆర్.ఎస్ - బిజెపి**
**-రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది**
**-పార్లమెంట్ ఎన్నికల కోసమే ఎర్రబెల్లి.. కేటీఆర్,హరీశ్ డ్రామాలు**
**-తెలంగాణ లో మతతత్వ రాజకీయాలకు చోటు లేదు**
**-రాష్ట్రంలో 15 ఎంపీలు గెలుస్తాం..కేంద్రంలో రాహుల్ గాంధీ నే ప్రధాని**
**-తెలంగాణ స్టేట్ కో ఆఫరేటీవ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పోరేషన్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి....**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంట నష్టం పై అంచనా వేయాలని అధికారులను ఆదేశించారని జంగా రాఘవ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆయన కాజీపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.బి.ఆర్.ఎస్.-బిజెపి ప్రభుత్వాలు పదేళ్లపాటు అస్తవ్యస్త విధానాలతో రైతాంగం నడ్డి విరిచాయని జంగా మండిపడ్డారు. గతంలో పదేళ్లుగా ఏనాడు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండ ఇవాళ కల్వకుంట్ల తారకరామారావు,హరీష్ రావు, దయాకర్ రావు ఇవాళ రాష్ట్రంలో తిరుగుతూ రైతుల పై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.14 వందల మంది బిడ్డలు త్యాగం చేస్తే వచ్చిన తెలంగాణ లో పదేళ్ళ కన్ను మిన్ను కనకుండా ప్రజల ను దోసుకొని ఆస్తుల సంపాదించుకొని కులికిన బి.ఆర్.ఎస్ నేతలు ఇవాళ పార్లమెంట్ ఎన్నికల కోసం డ్రామాలు మొదలెట్టినారని జంగా రాఘవరెడ్డి మండిపడ్డారు.గతంలో తాను డిసిసిబి చైర్మెన్ గా జిల్లాలో రైతాంగం కు ఇన్ ఫుట్ సబ్సిడీ, డ్రిఫ్,ఇరిగేషన్ కు,క్రాప్ లోన్లు.. ఇతర రుణాల సహాయం అందించి ఆదుకున్న విషయం జిల్లా ప్రజలకు తెలుసన్నారు.దయాకరరావు కు ప్రజలు ఓట్ల తో నీకు బుద్ధి చెప్పిన సిగ్గు లేకుండా రైతులకు అన్యాయం జరుగుతుందని పెడబొబ్బలు పెడుతున్నావు..రైతు అభివృద్ధి పై కాంగ్రెస్ ప్రభుత్వాల చిత్తశుద్ధి పై చర్చ సిద్ధమా పాలకుర్తి నడిగడ్డ కు వస్తావా..?? నీ పార్వతగిరి కి రమ్మంటావా.??హన్మకొండ కాళోజీ సెంటర్ బహిరంగ చర్చ కు వస్తావా.. మీ పార్టీ వస్తుందా అని జంగా సవాల్ విసిరారు. ఇక బిజెపి మతం పేరు చెప్పి ఓట్ల ను పొందాలని అనుకుంటున్నదని కానీ తెలంగాణా సమాజంలో కమ్యూనిస్టు భావజాలం ఎక్కువ అని అందుకని బీజేపీ ఇక్కడ నూకలు చెల్లవన్నారు.ఫోన్ ట్యాపింగ్ లో దయాకర్ రావు తప్పకుండా జైలుకు పోతాడాని..గతంలో దయాకర్ రావు దొంగ బుద్దితో తన తో పాటు తన అనుచరుల ఫోన్ లను చట్టవ్యతిరేకమైన పద్దతులలో ట్యాపింగ్ చేసి ఎన్నికల్లో లబ్ధి పొందినాడని జంగా ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్లు, మోటర్ దొంగలు అరెస్టు

**-పరకాల, ఇల్లంతకుంట, జమ్మికుంట, మొగులపల్లి ప్రాంతాలలో చోరీ**
**-వీటి విలువ 14, 19,400..**



**తరంగాలు/ పరకాల:**

గురువారం పరకాల పోలీస్ స్టేషన్లో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి దొంగలను పట్టుకున్న పోలీసులను అభినందించారు. డిసిపి మాట్లాడుతూ ఐదుగురు స్నేహితులు బండారి అనిల్ కుమార్, మాటూరి అరవింద్, సరి గొప్పల సాయి తేజ, కమలాపురం హరీష్ తోపాటు ఒక బాల నేరస్థుడు ఉన్నట్లు తెలిపారు. జల్సాలకు, తాగుడుకు అలవాటు పడి సెల్ఫ్ డ్రైవింగ్ కారులను కిరాయికి తీసుకొని రాత్రి వేళలో పరకాల, ఇల్లంతకుంట, జమ్మికుంట, మొగులపల్లి పరిసర ప్రాంతాలలోని వ్యవసాయ బావుల వద్ద ఉన్న మోటార్ లను దొంగలించి అందులో కాపర్ వైర్ ను వేరు చేసి అమ్ముకొని ఆ డబ్బులతో జల్సా చేసేవారని తెలిపారు. గురువారం రోజు తమ దగ్గర ఉన్న కాపర్ వైరును అమ్మేందుకు రెండు కార్లలో వెళుతుండగా పరకాల పోలీసులు చాకచక్యంగా నడికుడా చౌరస్తాలో పట్టుకున్నారని తెలిపారు. వారి వద్ద నుండి రెండు కార్లు, 41,000 రూపాయలు, నాలుగు సెల్ ఫోన్లు, 11 మోటర్లు, 57 కేజీలను కాపర్ వైర్ స్వాధీనం చేసుకోనైనది వీటి మొత్తం విలువ 14, 19,400 ఉంటుందని తెలిపారు. పరకాల సిఐ రవిరాజు, ఎస్ఐ రమేష్, కానిస్టేబుల్ టి.భాస్కర్, జి. కృష్ణ కుమార్, డి. దేవేందర్, డి. నాగరాజు, కె. నాగరాజు, వి. భాస్కర్, హెూంగార్డ్స్ సుధాకర్, రామన్న, రవీందర్ లను డిసిపి రవీందర్, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ అభినందించారు.

# ప్రకృతిని సంరక్షిస్తూ,ప్రకృతితో మమేకమై జీవించడమే అర్థవంతమైన జీవితం

**- మంత్రి కొండా సురేఖ**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ప్రకృతి మాత్రమే శాశ్వతమైనదనే సత్యాన్ని గుర్తిస్తే, మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేలా ఉద్యమించేందుకు ప్రేరణ లభిస్తుందని అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రకృతిని సంరక్షిస్తూ,ప్రకృతితో మమేకమై జీవించడమే అర్థవంతమైన జీవితమని మంత్రి తెలిపారు.ప్రపంచ అటవీ దినోత్సవాన్ని (మార్చి 21) పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ తన భావాలను పంచుకున్నారు.అడవులను సంరక్షించుకునే దిశగా ప్రజలకు అవగాహన కలిగించే నిమిత్తం ప్రతి యేడు మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని మంత్రి సురేఖ అన్నారు. అడవుల ప్రాముఖ్యత,అడవులతో మనిషికున్న అనుబంధం,అడవుల సంరక్షణకు అనుసరించాల్సిన కార్యాచరణ,అడవులను సంరక్షించుకోకపోతే తలెత్తె విపత్కర పరిస్థితులను అటవీ దినోత్సవం సందర్భంగా అవలోకనం చేసుకోవాల్సిన అవసరమున్నదని మంత్రి అన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఈ యేడు "అడవులు, ఆవిష్కరణలు మెరుగైన ప్రపంచం కోసం కొత్త పరిష్కారాలు" థీమ్ తో ప్రపంచవ్యాప్తంగా అటవీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని మంత్రి తెలిపారు .పట్టణీకరణ, పరిశ్రమల స్థాపన, ప్రాజెక్టుల నిర్మాణం, పోడు వ్యవసాయం,గృహాల నిర్మాణం వంటి కారణాలతో అడవులు నానాటికీ అంతరించి పోతున్నాయి. భూ విస్తీర్ణానికి అనుగుణంగా అడవుల విస్తరణ లేకపోవడంతో గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో కఠిన సమస్యలు ఎదుర్కొంటున్నాం. పర్యావణంలో సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతున్నాం" అని మంత్రి సురేఖ పేర్కొన్నారు.మానవ మనుగడకు జీవనాధారాలైన గాలి,ఆహారానికి ఆలవాలమైన అడవులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉన్నదని మంత్రి పేర్కొన్నారు. మానవాళి మనుగడకు, భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా జీవించడానికి అడవులను సంరక్షించుకోవాల్సిన అత్యయిక పరిస్థితి నెలకొందని అన్నారు. వన్య ప్రాణులకు ఆవాసాలైన అడవులను కాపాడుకుంటేనే జీవవైవిధ్యం వర్ధిల్లుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టే చర్యలకు ప్రజలు కూడా తమవంతు సహకారం అందిస్తేనే అడవుల విస్తీర్ణంలో వృద్ధి నమోదవుతుందని, ఈ దిశగా ప్రజలు కలిసి రావాలని మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు.తెలంగాణలో 24.05 శాతం ఉన్న అడవుల విస్తీర్ణాన్ని జాతీయ అటవీ విధానం ప్రకారం 33 శాతానికి పెంచే దిశగా కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. ఓ వైపు ఉన్న అడవులను సంరక్షించుకుంటూనే, మరోవైపు అటవీ సంపదను పెంచేందుకు సమర్పణ,సంకల్పంతో ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరిత యజ్ఞంలో భాగస్వాములైన అటవీ శాఖ ఉద్యోగులు,స్వచ్ఛంద సంస్థలు,పౌర సంఘాలు,ప్రజలకు మంత్రి సురేఖ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# ఎటూ తేల్చుకోలేక పోతున్న గులాబీబాస్

(మొదటి తరువాయి)

స్థానాలపై మాత్రం పార్టీలో సస్పెన్స్ కొనసాగుతోంది. మెదక్, సికింద్రాబాద్, నల్గొండ, భువనగిరి, హైదరాబాద్ స్థానాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ ఐదు స్థానాలకు అభ్యర్థుల ప్రకటన కాస్త ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పెండింగ్ స్థానాల అభ్యర్థుల కోసం కేసీఆర్ మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. నేతలు పార్టీ వీడుతుండటం కూడా అభ్యర్థుల ఎంపిక తలనొప్పిగా మారింది. నల్గొండ నుంచి బరిలో నిలపడానికి మొదట గుత్తా అమిత్ రెడ్డి పేరును బీఆర్ఎస్ పరిశీలించింది. అయితే అమిత్ రెడ్డి పోటీకి నో చెప్పడంతో సైదిరెడ్డికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సైదిరెడ్డి కూడా బీజేపీలోకి వెళ్లడంతో అభ్యర్థి కోసం గులాబీ బాస్ తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నల్గొండ కోసం కంచర్ల కృష్ణారెడ్డి, కడారు అంజయ్య యాదవ్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అయితే బీఆర్ఎస్ అధినేత మాత్రం కంచర్ల కృష్ణారెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక భువనగిరిలోనూ అదే పరిస్థితి నెలకొంది. భువనగిరి కోసం మొదట మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేరును బీఆర్ఎస్ పార్టీ దాదాపు ఖరారు చేసింది. కానీ పైళ్ల కాంగ్రెస్ వైపు చూస్తుండటంతో మరో అభ్యర్థి కోసం కేసీఆర్ కసరత్తు మొదలుపెట్టారు. ప్రస్తుతం భువనగిరి రేసులో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, దూదిమెట్ల బాలరాజు ఉన్నారు. మరోవైపు సికింద్రాబాద్ నుంచి తలసాని సాయికిరణ్ పోటీకి విముఖత చూపడంతో మరో అభ్యర్థి కోసం బీఆర్ఎస్ అన్వేషణ సాగిస్తోంది. సికింద్రాబాద్ కోసం పద్మారావు, దాసోజు శ్రావణ్, రావుల శ్రీధర్ రెడ్డి పేర్లను కేసీఆర్ పరిశీలిస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి పద్మారావును పోటీ చేసేందుకు బీఆర్ఎస్ ఒప్పిస్తున్నట్లు తెలుస్తోంది.

అటు మెదక్ అభ్యర్థిపైనా పీటముడి ఇంకా వీడలేదు. మొదట మెదక్ కోసం ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి పేరును కేసీఆర్ పరిశీలించారని సమాచారం. వెంకట్రామిరెడ్డి పోటీకి ఆసక్తి చూపకపోవడంతో ఒంటేరు ప్రతాపరెడ్డి పేరును అధినేత పరిశీలిస్తున్నారు. అలాగే హైదరాబాదులో పోటీ నామ మాత్రమే కావడంతో మిగిలిన నాలుగు స్థానాలపైనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఒకటి, రెండు రోజుల్లోనే పెండింగ్ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఉండే అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచార వ్యూహాలను రచిస్తున్నారు. ఇకపోతే మెదక్ సీటు మరింత ప్రతిష్టాత్మకం కావడంతో ఇక్కడ గెలుపు గుర్రాలపై ఆలోచన చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమానికి ముందు నుంచి బీఆర్ఎస్ ఇక్కడ గెలుస్తోంది. 2009లో టీఆర్ఎస్ నుంచి విజయశాంతి, 2014లో మెదక్ నుంచి కేసీఆర్ ఎంపీగా గెలిచారు. మళ్లీ ఉప ఎన్నికల్లోనూ, 2019 లోక్ సభ ఎన్నికల్లోనూ కొత్త ప్రభాకర్ రెడ్డి టీఆర్ఎస్ నుంచి ఎంపీగా గెలిచారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఒక్క మెదక్ తప్ప..మిగతా ఆరు స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఇక్కడ సిద్దిపేట నుంచి హరీశ్ రావు, గజ్వేల్ నుంచి కేసీఆర్, దుబ్బాక నుంచి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిచారు.

మెదక్ లో బీఆర్ఎస్ కు మంచి పట్టు ఉన్నా ప్రస్తుతం లోక్ సభకు పోటీ చేసేందుకు ఎవర్ని బరిలోకి దింపాలనేదానిపై అధిష్టానం తర్జనభర్జనలో పడింది. లోక్‌సభ ఎన్నికల్లో ఖచ్చితంగా గెలుస్తామనుకుంటున్న స్థానాన్ని ఎలాగైనా వదులుకోవద్దని బీఆర్ఎస్ చూస్తోంది. కాంగ్రెస్ నుంచి నీలం మధు పేరు వినిపిస్తోంది. బీజేపీ నుంచి రఘునందన్ రావు బరిలో దిగారు. ఇక బీఆర్ఎస్ నుంచి మెదక్ లోక్‌సభకు తాజాగా


హరీశ్ రావు లేదా కేసీఆర్ పోటీచేయాలని బీఆర్ఎస్ నేతలు కోరుతున్నారు. కీలక నేతలు బరిలో దిగితే ఖచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే హరీశ్ రావు మెదక్ నుంచి పోటీ చేస్తే పార్టీ క్యాడర్ లో జోష్ వస్తుందంటున్నారు. కేసీఆర్ కూడా హరీశ్ ను పోటీ చేసేందుకు మొగ్గుచూపిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఎవ్వరూ కాదంటే మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేరును కూడా పరిశీలిస్తున్నారు. మొత్తంగా మిగిలిన ఐదు స్థానాల్లో గులాబీ బాస్ ఎవర్ని బరిలోకి దింపుతారో అన్న ఉత్కంఠ కలుగుతోంది. ఇక నాగర్‌కర్నూలులో మాత్రం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ ఖాయమని అంటున్నారు.

# సీఎం కావాలనే ఆలోచన లేదు

హైదరాబాద్,-తరంగాలు-, ):పార్లమెంట్ ఎన్నికల తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ఏకనాథ్ షిండేగా అవుతారని కొంత మంది సోషల్ మీడియా ఇంటర్వ్యూల్లో ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంపై మీడియా ప్రతినిధులతో మాట్లాడినప్పుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత నేనే సీఎం అనడం ఊహాజనితమని మండిపడ్డారు. పళు ్ళ ఉన్న చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయని.. తన దగ్గర పండ్లు ఉన్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట రోజు ఉంటే నంబర్ 2 ఎలా అవుతానని ప్రశ్నించారు. హైకమాండ్ కూడా నేను సీఎం కావాలంటే కొన్ని ఈక్వేషన్స్ చూస్తుంది కదా..! అని ప్రశ్నించారు. నేను సీఎం కావాలని అనుకోవట్లేదు..ఆలోచన లేదుని.. తాను ఎవ్వరికీ టచ్ లోకి వెళ్ళలేదు..అదంతా ప్రచారం అన్నారు. మా ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ ఎంపీ సీట్లు గెలవబోతున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మీద మేము కక్ష పూరితంగా కేసూలు పెడుతున్నామంటున్నారు. అవన్ని గత ప్రభుత్వంలో వారు అధికార దుర్వినియోగంతో చేసిన తప్పులు అన్ని కనబడుతున్నవి కదా అని ప్రశ్నించారు. జలాశయాల్లో నీరు లేకపోవడం, పంటలు ఎండిపోవడం వంటీ ఫోటోలు. వీడియోలు పెట్టి కొన్ని మీడియా సంస్థలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబర్ లో రాబోయే ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు ఉంచాల్సిన బాధ్యత వారిపై ఉంది కాని చేయాల్సిన పనులు చేయకుండా భాద్యత విస్మరించి మాపై రాళ్ళేయడం తగదని మండిపడ్డారు. కాళేశ్వరం ఫలితం ఎవరికి దక్కిందో అందరికి తెలిసిందేనని పొంగులే? గుర్తు చేసారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒకటి రెండు ఎంపీ సీట్లు గెలిస్తే గొప్ప అనుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ. మాకు ఎంఐఎం మద్దతు తెలపుతుంది. ఇతర పార్టీల నుండి మా పార్టీలోకి రమ్మని మేం ఎవరిని అడగటం లేదు. వారికై వారు స్వచ్ఛందంగా వస్తున్నారని గుర్తు చేశారు. మేం ఇంకా గేట్లు ఎత్తలేదని ఎత్తితే వరద ఆగదని చేరికలపై వ్యాఖ్యానించారు. మేం చెప్పిందే చేస్తున్నం. గత పాలకుల అవినీతి మీద పోరాడుతూనే. డిస్టర్బ్ అయిన వ్యవస్థను దారిలో పెడుతున్నామన్నారు. 5ఎకరాలకు రైతు బంధు అని చెప్పినట్టే ఇస్తున్నామన్నారు. జీతాల చెల్లింపుల్లో కొంత ఆలస్యం అయిన మాట వాస్తవమే. ఆ దిశగా పరిష్కారం కోసం పనిచేస్తున్నా మన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడేందుకు వెనుకాడ బోమమని.. 14స్థానాలు గ్యారెంటీ గెలుస్తామన్నారు. రెండు సంవత్సరాలు కంటే ఎక్కువగా ఉన్న అధికారులను మొత్తం షిఫ్ట్ చేస్తాం... రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేస్తామని.. ధరణి లో మంచి అంశాలు ఉంటే ఉంచి.. భూమాత పోర్టల్ ను తీసుకొస్తామని ప్రకటించారు. ధరణిపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ధరణికి సంబంధించి తన వద్ద మరింత సమాచారం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేస్తామని.. వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్యలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి ఫోన్లను ట్యాపింగ్ చేయడం లేదని స్పష్టం చేశారు. ధరణి ద్వారా జరిగిన అక్రమాలన్నిం టినీ ఆధారాలతో సహా బయటపెట్టి, శ్వేతపత్రం విడుదల చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గత సర్కారు ధరణిని రహస్య డాక్యుమెంట్‌గా చూసిందని, తమ ప్రభుత్వం ఏదీ దాచి పెట్టదని స్పష్టం చేశారు. ధరణిలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విషయాలను తొలగించి.. మంచి వాటిని కొనసాగిస్తామన్నారు. గురువారం మీడియా ప్రతినిధులతో మంత్రి ఇష్టాగోష్టిగా మాట్లాడారు.రిజిస్ట్రేషన్ల శాఖను కూడా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ సమస్య నుంచి బయటపడ్డామని, మంచి నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసే ప్రసక్తే లేదన్నారు. మీడియా అకాడమీ ఛైర్మన్‌తో చర్చించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కచ్చితంగా తెలంగాణలో 14 స్థానాలు గెలుస్తుందని, ఇప్పుడున్న పరిస్థితుల్లో బిఆర్ఎస్‌కు ఒకటో, రెండో వస్తే గొప్ప అని వ్యాఖ్యానించారు.

# ఇండియాలో వేగంగా తగ్గిన సంతానోత్పత్తి


-రేటు 6.2 నుంచి 2కి తగ్గిన సంతానోత్పత్తి
-ది లాన్సెట్ అధ్యయనంలో వెల్లడి



తరంగాలు-న్యూఢిల్లీ,
: ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో సంతానోత్పత్తి రేటు(ఫర్టిలిటీ రేట్) పడిపోతోంది. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. చైనా, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు తక్కువ సంతానోత్పత్తి రేటును ఎదుర్కొంటున్నాయి. ఇదిలా ఉంటే ఇండియాలో కూడా సంతానోత్పత్తి రేటు 1950లో దాదాపుగా 6.2 శాతంగా ఉంటే 2021 నాటికి 2కి పడిపోయినట్లు ది లాన్సెట్ అధ్యయనం తెలిపింది. టోటల్ ఫెర్టిలిటీ రేట్(%ఖీ=%) 1950లో ఒక మహిళకు 4.8 కంటే ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉంది. 2021లో ఒక్కో మహిళ 2.2 పిల్లలను మాత్రమే కలిగి ఉంది. ఈ గణాంకాలు 2050, 2100 నాటికి 1.8, 1.6 శాతానికి తగ్గుతాయని అంచనా వేయబడింది. 2021లో ప్రపంచవ్యాప్తంగా 12.9 కోట్ల పిల్లలు జన్మించారు, 1950లో దాదాపుగా 9.3 కోట్ల నుంచి 2016లో 14.2 కోట్ల పిల్లల జననాలకు తగ్గింది. భారతదేశంలో 1950లో 1.6 కోట్ల కంటే ఎక్కువ సజీవ జననాలు జరిగాయి, 2021లో ఇది 2.2 కోట్ల పిల్లల జననాలు జరిగాయి. 2050 నాటికి ఇది 1.3 కోట్లకు చేరే అవకాశం ఉంది. ప్రస్తుతం చాలా దేశాలు సంతానోత్పత్తి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. అయితే, తక్కువ-ఆదాయ దేశాల్లో మాత్రం ఇప్పటికీ సంతానోత్పత్తి రేటు అధికంగానే ఉంది. ఈ దేశాలు 21 శతాబ్ధంలో కూడా అధిక ఫెర్టిలిటీ సమస్యలను ఎదుర్కొంటోందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా పశ్చిమ, తూర్పు సబ్ సహారా ఆఫ్రికాలోని కొన్ని దేశాలు ఇది ఎక్కువగా ఉంది. 2021 నుంచి 2100 వరకు ప్రపంచ సజీవ జననాల్లో తక్కువ ఆదాయ దేశాల వాటా 18 శాతం నుంచి 35 శాతానికి రెట్టింపు అవుతుందని, కొన్ని పేద దేశాల్లో ఎక్కువ మంది పిల్లలు పుడుతారని పరిశోధకులు అంచానా వేశారు. మారుతున్న వాతావరణ మార్పులు, అధిక సంతానోత్పత్తి తక్కువ ఆదాయ దేశాలు తరుచుగా వరదలు, కరువులు కారణంగా ఆహారం నీరు కొరత ఎదుర్కొంటుందని హీట్ రిలేటెడ్ వ్యాధులు, మరణాలు పెరుగుతాయని నివేదిక చెప్పింది. సంతానోత్పత్తి అనేది ఆర్థిక వ్యవస్థలు, భౌగోళిక రాజకీయాలు, ఆహార భద్రత, ఆరోగ్యం, పర్యావరణం ఇలా పలు అంశాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని చెప్పింది. ముఖ్యంగా మధ్య- ఉన్నత ఆదాయ దేశాలకు, తక్కువ ఆదాయ దేశాల మధ్య స్పష్టమైన జనాభా విభజనను చూపిస్తుందని నివేదిక పేర్కొంది. వృద్ధాప్య జనాభా సవాళ్లను పరిష్కరించడానికి ప్రభుత్వాలు నిధులను, ఇతర మార్గాలను గుర్తించకపోతే, ఇది జాతీయ ఆరోగ్య బీమా, సామాజిక భద్రత కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలపై ఎక్కువ ఒత్తిడి తెస్తుందని నివేదిక హెచ్చరించింది. ప్రపంచ జనాభా నిరంతర క్షీణత వనరులు, కర్బణ ఉద్గారాలపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు పర్యావరణ పురోగతికి అవకాశాలు అందించవచ్చు. ఇక తక్కువ ఆదాయదేశాల్లో సంతానోత్పత్తిని తగ్గించడానికి గర్భనిరోధక వెసులుబాటు, విద్య వంటివి సహాయపడుతాయని పరిశోధకులు అంచనా వేశారు. పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (%ఖీ×%) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పూనమ్ ముత్రెజా మాట్లాడుతూ.. ఈ పరిశోధన ఇండియాకు తీవ్ర చిక్కులను కలిగి ఉందని, వృద్ధాప్య జనాభా, శ్రామిక శక్తి కొరత వంటి సవాళ్లను ప్రేరేపించవచ్చని హెచ్చరించారు. ఈ సవాళ్లకు భారత్ ఇప్పుడు కొన్ని దశాబ్దాల దూరంగా ఉన్నప్పటికీ.. ఇప్పటి నుంచే సమగ్రమైన విధానంతో మనం పనిచేయాలని సూచించారు.


# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన నాయకులు

-బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి..
-కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..



తరంగాలు / డోర్నకల్
కాంగ్రెస్ లో చేరిన మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు జెడ్పీటీసీ భర్త మురళీధర్ రెడ్డి, మాజీ ఓడిసియంయస్ ఛైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి, బాలుచౌహాన్, జేఏసీ నాయకులు మెంచు అశోక్, మాజీ సర్పంచులు నూకల అభినవ్ రెడ్డి, బానోత్ రాంలాల్... ఈ..కార్యక్రమంలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ పాల్గొన్నారు..


# ఆరూరి రమేష్ ను కలిసిన వర్ధన్నపేట బిజెపి నాయకులు



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట
ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ ను భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాయపురపు కుమార స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, దోమకొండ శ్రీనివాస్, చీపురు వెంకటస్వామి, పోశాల సురేష్, డోలి సతీష్, సిందం శ్రీనివాస్,నాంపెల్లి యాకస్వామి, కర్క సోమిరెడ్డి,న్యాలం సాయిలు, పెండోట మహంత్, సమ్మె హరీష్ శ్రీరాముల సంపత్,నిమ్మనబోయిన కిషోర్ మరియు దాడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మనో బలమే కెసిఆర్

-జిల్లా నాయకులు కంజర్ల మహేష్...



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట
బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా సంక్షేమమే పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశం అని, అవసరాల కోసం, దనార్జన కోసం, పార్టీలో పదవుల కోసం పార్టీని వీడి వెళ్లిపోయిన నాయకులను ప్రజాక్షేత్రంలో ఓడించక తప్పదు అని భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు కంజర్ల మహేష్ అన్నారు.చావు నోట్లో తలపెట్టి నేను సచ్చుడా తెలంగాణ వచ్చుడా అనే ఒక నినాదంతో రాష్ట్ర ప్రజలను మమేకం చేసి తను చావు అంచుల దాకా వెళ్లి ఢిల్లీ మేడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు.ఉద్యమ రథసారథి కేసీఆర్ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా ఉద్యమ నాయకులకు ప్రభుత్వం తగు బాధితుల అప్పజెప్పి ఎమ్మెల్యేలను, ఎంపీలను, స్థానికంగా సర్పంచ్లను, ఎంపీటీసీలను ,కార్పోరేటర్లను, జెడ్పిటిసి, జడ్పీ చైర్మన్గా పదవులు ఇచ్చి తెలంగాణను బంగారు తెలంగాణ నిర్మించే క్రమంలో అధికారం కోల్పోయినా కూడా ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఉంటుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్ కోసం పుట్టినటువంటి ఏకైక పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి ఇప్పుడు భారత రాష్ట్ర సమితి ఏనాటికి కూడా తెలంగాణ ప్రజలను మోసం చేయదు, దూరం చేసుకోదు ప్రజల కష్టసుఖాలు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. టిఆర్ఎస్ పార్టీలో పదవులను అనుభవించి, పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు స్వలాభం కోసం పార్టీని వీడి కార్యకర్తలను నట్టేట ముంచిపోయినటువంటి నాయకులకు ప్రజాక్షేత్రంలో ఓటమి తప్పదని హెచ్చరించారు.వరంగల్ ఎంపీ గా పోటీ చేస్తున్న విద్యావంతురాలు డాక్టర్ కడియం కావ్య ను అధిక మెజార్టీతో బి ఆర్ ఎస్ శ్రేణులు, కార్యకర్తలు గెలిపించాలని కోరారు. బి ఆర్ ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ఒక యుద్ధ సైనికుడిలా పనిచేయాలన్నారు.

# కాలేశ్వరం డిజైన్లపై ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ ఆరా

-వరుసగా రెండోరోజూ ఇంజనీర్లతో భేటీ

తరంగాలు-హైదరాబాద్,
నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ రెండో రోజు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లతో సమావేశమైంది. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో చంద్రశేఖర్ అయ్యర్ కమిటీ ఇంజినీర్లతో విడివిడిగా చర్చలు జరిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ డిజైన్ల వివరాలపై ఆరా తీస్తోంది. వాటిని రూపొందించిన సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లతో ఇప్పటికే బుధవారం సమావేశమైంది. గురువారం కూడా ఈ భేటీ కొనసాగింది. ప్రాజెక్టు నిర్మాణంలో బాధ్యులైన ఇంజినీర్లతో విడివిడిగా సమావేశమవుతున్న చంద్రశేఖర్ అయ్యర్, సభ్యులు.. డిజైన్లకు సంబంధించిన వివరాలు తీసుకున్నారు. ఆనకట్టల నిర్వహణ బాధ్యతలు చూసే ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగం నుంచి కమిటీ సమగ్ర వివరాలు కోరింది. 2019లో సమస్యలు ఉత్పన్నమైనప్పటి నుంచి తీసుకున్న చర్యలు, చేపట్టిన తనిఖీల వివరాలు ఇవ్వాలని స్పష్టం చేసింది.

తరంగాలు
Tharangalu Daily News Paper

# అగ్నిబాన్ మిషన్ ప్రయోగం వాయిదా

తరంగాలు-శ్రీహరికోట,



అగ్నిబాన్ మిషన్ ప్రయోగం వాయిదా పడింది. దేశంలోనే ప్రైవేట్ రంగంలో రెండో రాకెట్ ప్రయోగానికి శ్రీహరికోటలోని షార్ సిద్ధమైంది. అయితే టెక్నికల్ సమస్యతో ఈ ప్రయోగానికి ఇబ్బందులు తలెత్తాయి. దీంతో ఈ ప్రయోగాన్ని వాయిదా పడింది. మార్చి 22న తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని షార్ నుంచి ఈ ప్రయోగం జరగనుంది. అయితే సాంకేతిక సమస్యలతో ఈ ప్రయోగం వాయిదా పడింది. లాంచింగ్ డేట్ త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొంది. షెడ్యూల్ ప్రకారం మార్చి 22న జరగాల్సి ఉంది. స్పేస్ స్టార్టప్ సంస్థ అగ్నికుల్ కాస్మోస్ ప్రైవేట్ లిమిటెడ్ తన మొదటి రాకెట్ అగ్నిబాన్‌ను సిద్ధం చేసింది. 3డీ ప్రింటింగ్ విధానంలో రూపొందించిన ఇంజిన్‌ను ఈ రాకెట్‌కు అమర్చారు. అగ్నికుల్ కాస్మోస, మద్రాసు ఐఐటీ స్పేస్ టెక్నాలజీ స్టార్టప్ తరపున సబ్ ఆర్బిటల్ రాకెట్‌ను రూపొందించి షార్ నుంచి ప్రయోగించేందుకు ఏర్పాట్లు చేస్తుకున్నారు. అగ్నికుల్ ప్రయోగ వాహకనౌకకు అగ్నిబాన్ సబార్బిటల్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్‌గా నామకరణం చేశారు. ప్రస్తుతం ప్రయోగ వేదిక రాకెట్‌కు పలు తనిఖీలు కూడా చేశారు. ఇది అగ్నిలెట్ ఇంజన్‌తో నడిచే సింగిల్ స్టేజ్ వాహక నౌక. ఈ సెమీ క్రయోజనిక్ ఇంజన్‌ను పూర్తిగా 3డీ సాంకేతికతతో రూపొందించారు. 6కేఎన్ సామర్థ్యాన్ని కలిగిన ఈ రాకెట్‌లో 300 కిలోల పేలోడ్‌తో 700 కిలోమీటర్ల దూరంలో పంపే విధంగా డిజైన్ చేశారు. షార్‌లో అగ్నికుల్‌కు చెందిన సొంత ప్రయోగ వేదిక, మిషన్ కంట్రోల్ సెంటర్‌ను గత ఏడాది ఏర్పాటు చేశారు. ఈ రాకెట్‌ను షార్‌లోని ఏఎస్ఎల్వీ కాంప్లెక్స్‌లో అనుసంధానం చేశారు.

# ఓట్లడిగే బిజెపి నేతలను నిలదీయండి

**-15 లక్షలు ఖాతాల్లో ఎందుకు పడలేదో అడగండి**
**-రెండుకోట్ల ఉద్యోగాలపై నిలదీయాల్సిందే**
**-కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచన**

తరంగాలు-జగిత్యాల

: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ డబుల్ డిజిట్ ఎంపీ సీట్లు గెలవబోతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని అన్నారు. అయితే తమ తప్పులు కప్పి పుచ్చుకునేందుకు బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌పై విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తలచుకుంటే బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో నేతలు ఎవరూ ఉండరని అన్నారు. ఓట్లడగానికి వచ్చిన బిజెపి నేతలను ఉద్యోగాల గురించి నిలదీయాలన్నారు. అలాగే రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయో అడగాలన్నారు. అలాగే కాతాల్లో 15 లక్షల సంగతి ఏమైందో చెప్పాలని అన్నారు. 15 లక్షలు ఖాతాల్లో పడితే బిజెపికి, పడనివారు కాంగ్రెస్‌కు ఓటేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి రమ్మని తాము ఎవరిని అడగటం లేదని.. స్వచ్ఛందంగా



నేతలే తమ పార్టీలో చేరుతామని వస్తున్నారని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొంతమంది నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి చర్యలకు పాల్పడదని.. అధికారం ఎక్కడ కోల్పోతామని కేసీఆర్ భయపడి ఇష్టారితీగా ఫోన్లను ట్యాప్ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ మీద తాము కక్ష పూరితంగా కేసులు పెట్టలేదన్నారు. జలాశయాల్లో నీరు లేకపోవడం, పంటలు ఎండిపోయిన ఫొటోలు, వీడియోలను చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కొన్ని మీడియా సంస్థలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తమ ప్రభుత్వం ఏర్పడింది డిసెంబర్‌లోనని.. రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు గుర్తించి సమస్యలు లేకుండా ప్రభుత్వం చూస్తున్నదని అన్నారు. కానీ కేసీఆర్ చేయాల్సిన పనులు చేయకుండా బాధ్యత విస్మరించి తమపై రాళ్లేయడం తగదన్నారు. కాళేశ్వరం ఫలితం ఎవరికి దక్కిందో అందరికీ తెలిసిందేనని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్కసీటు గెలిస్తే గొప్పని చెప్పారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని... అన్నారు. తాము చెప్పిందే చేస్తున్నామని.. గత పాలకుల అవినీతి మీద పోరాడుతున్నామన్నారు. కేసీఆర్ వల్ల దెబ్బతిన్న వ్యవస్థను ప్రభుత్వం దారిలో పెడుతున్నదని చెప్పారు. 5 ఎకరాలకు రైతుబంధు ఇస్తామని మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పామని.. చెప్పినట్లే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని అన్నారు. రాళు రప్పలు, కొండలు గుట్టలకు రైతుబంధు రాదన్నారు.

# బెల్టు షాపులపై దాడులు

**-అక్రమంగా అమ్ముతున్న మద్యం సీసాలు స్వాధీనం**

తరంగాలు-హైదరాబాద్,



ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో బెల్ట్ షాపులపై ఎస్ఓటీ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై ఎస్వోటీ పోలీసులు దాడులు చేపట్టారు. 8 పీఎస్‌ల పరిధిల్లో రూ.7.47 లక్షల విలువైన 796 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న ఎనిమిది మద్యం షాపులపై పోలీసులు దాడి చేశారు. లైసెన్స్? లేకుండా అధిక ధరలకు లిక్కర్ అమ్ముతున్నారు. లైసెన్స్ ఉన్న షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని అధికారులు తెలిపారు. షాపులపై కేసులు నమోదు చేశారు.

# ప్రధాని మోడీ సభలో భద్రతా వైఫల్యం

**-నివేదిక కోరిన కేంద్ర ఎన్నికల సంఘం**

తరంగాలు-న్యూఢిల్లీ,

: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొన్న సభలో భద్రతా వైఫల్యంపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. దీనిపై నివేదిక ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాను కోరింది. త్వరగా విచారణ పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో భాజపా, తెదేపా, జనసేన కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సభలో పోలీసుల వైఫల్యం అడుగడుగునా కనిపించింది. పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తన యంత్రాంగంతో బందోబస్తు విధులు సమర్థంగా చేయించటంలో విఫలమయ్యారని విపక్షాలు ఆరోపించాయి. ప్రధాని సభలో జరిగిన తొక్కిసలాట, రభసే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నాయి. ప్రధాన వేదికకు సమీపంలో ఉన్న గ్యాలరీలోనే నీళ్ల సీసా విసరడం, వేదిక ముందు తోపులాట చోటుచేసుకున్నా పట్టించుకోలేదు. వీవీఐపీ, మీడియా గ్యాలరీల్లోకి కార్యకర్తలు చొచ్చుకువచ్చి తోపులాటకు దిగినా పోలీసులు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు. పోలీసుల వైఫల్యంపై ఫిర్యాదులు అందడంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది.




---

# చెన్నై సూపర్ కింగ్స్ కొత్త కెప్టెన్ గా రుతురాజ్ గైక్వాడ్



అనుకున్నదే జరిగింది. మిస్టర్ కూల్ మహేంద్ర సింగ్ ధోనికి ఇదే ఆఖరి ఐపీఎల్. దాని తగ్గట్టుగానే ఈ సీజన్ మొదలయ్యే ఒక్క రోజు ముందుగా చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తన కొత్త కెప్టెన్‌ను ప్రకటించింది. కెప్టెన్సీ బాధ్యతల నుంచి ధోని తప్పుకున్నాడని ఐపీఎల్ 2024లో సీఎస్‌కే సారధ్య పగ్గాలను.. ఆ జట్టు ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ చేపట్టనున్నాడు. తాజాగా ఐపీఎల్ ట్రోఫీతో 10 జట్ల కెప్టెన్ల ఫోటోలు దిగగా.. అందులో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ధోని స్థానంలో రుతురాజ్ గైక్వాడ్ కనిపించాడు. అటు ఐపీఎల్ అధికారిక ట్విట్టర్ కూడా చెన్నై కొత్త రుతురాజ్ అని అఫీషియల్‌గా ప్రకటించింది. మరోవైపు పంజాబ్ కింగ్స్ వైస్ కెప్టెన్ జితేష్ శర్మ అని కూడా వెల్లడించింది. 42 ఏళ్ల మహేంద్ర సింగ్ ధోని.. 2008లో ఐపీఎల్ మొదటి సీజన్ దగ్గర నుంచి చెన్నై సూపర్ కింగ్స్‌కు కెప్టెన్‌గా కొనసాగుతూ వచ్చాడు. 12సార్లు ప్లేఆఫ్స్, 10సార్లు ఫైనల్స్‌కి ధోని సారథ్యంలోనే సీఎస్‌కే చేరింది. 2022 సీజన్ ప్రారంభంలో రవీంద్ర జడేజాకు చెన్నై పగ్గాలు అప్పగించాడు ధోని.. అయితే ఆ నిర్ణయానికి వ్యతిరేకత రావడంతో సరిగ్గా ఎనిమిది మ్యాచ్‌ల అనంతరం తిరిగి పగ్గాలు చేపట్టాడు మిస్టర్ కూల్. ఇప్పటిదాకా ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను 212 మ్యాచ్‌లకు సారథ్యం వహించి.. 128 విజయాలు అందించాడు ధోని. అలాగే 82 మ్యాచ్‌ల్లో ఓటమి ఎదుర్కొంది సీఎస్‌కే. గత సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్‌లో అద్భుత విజయాన్ని సాధించి చెన్నైకి ఐదో ఐపీఎల్ టైటిల్ అందించాడు ధోని. దానితో చెన్నై మొత్తంగా టీ20 టోర్నమెంట్లలో ఏడు ట్రోఫీలు అందుకుంది. కాగా, ఆగష్టు 15, 2020లో ధోని అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ధోని సారథ్యంలోనే 2007లో టీ20 వరల్డ్‌కప్, 2011లో వన్డే ప్రపంచకప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకుంది టీమిండియా.

## స్పోర్ట్స్

# చెపాక్‌లో ధోనికి తిరుగులేదా?

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌సీజన్ 17 ప్రారంభానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. శుక్రవారం (మార్చి 22) నుంచి ప్రారంభమయ్యే ఓపెనింగ్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. అంటే చెన్నై సూపర్ కింగ్స్ హోమ్ గ్రౌండ్ లో తొలి మ్యాచ్ ఆడడం ప్లస్ పాయింట్ అవుతుంది. ఎందుకంటే ఎంఏ చిదంబరం మైదానంలో సీఎస్‌కే జట్టు కు మంచి రికార్డులున్నాయి. ముఖ్యంగా ఈ గ్రౌండ్ లో చేతిలో కేవలం ఒక్క సారి మాత్రమే ఓడిపోయింది. ఎంఏ చిదంబరం స్టేడియంలో ఇరు జట్లు ఇప్పటి వరకు 8 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు 7 సార్లు గెలిచింది. జట్టు ఒకసారి మాత్రమే విజయం సాధించింది. అది కూడా 2008లో. దీని తర్వాత చెన్నైలో విజయం సాధించలేదు. జట్టు తమ సొంత మైదానంలో ఇప్పటి వరకు 64 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 18 మ్యాచ్‌ల్లో ఓడి 46 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. అందుకే చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు చిదంబరం మైదానం కొట్టిన పిండిలాంటిదంటారు ఫ్యాన్స్. అదే సమయంలో ఆర్‌సిబి జట్టు చెన్నై మైదానంలో మొత్తం 12 మ్యాచ్‌లు ఆడింది. 5 మ్యాచ్‌ల్లో గెలిచి 7 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. అయితే, ఈ ఫీల్డ్‌లో టాస్ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సీఎస్‌కే ఇక్కడ ఎక్కువ మ్యాచ్‌లు గెలవడంలో టాస్ ప్రముఖ పాత్ర పోషించింది. చెన్నైలో ధోనీ సేన గెలిచిన 46 మ్యాచ్‌ల్లో 30 మ్యాచ్‌ల్లో సీఎస్‌కే మొదట బ్యాటింగ్ చేయడం గమనార్హం. కాబట్టి, ఇక్కడ పైచేయి అయినప్పటికీ, టాస్ విన్ అయితే ఆశ్చర్యకరమైన ఫలితాలను ఆశించొచ్చు. కాగా సీఎస్‌కే, ఆర్‌సీబీ మధ్య మ్యాచ్ శుక్రవారం రాత్రి 7.30కు షురూ కానుంది.

# బెంగళూరు అభిమానుల ప్రేమను ఫీల్ అయ్యాం

దాదాపు గత 17 ఏళ్ల నుంచి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు అభిమానులు అందరూ కూడా నిరీక్షణగా ఎదురు చూస్తున్న కల ఇటీవల నెరవేరింది. ఐపీఎల్ లో బెంగళూరు జట్టు టైటిల్ గెలవక పోయినప్పటికీ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో మాత్రం రెండో సీజన్లోనే ఇది సాధ్యమైంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రాయల్ చాలెంజెస్ బెంగళూరు జట్టు అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇకపోతే ఇటీవల అటు ఆర్సిబి అన్ బాక్స్ ఈవెంట్ నిర్వహించగా.. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో టైటిల్ గెలిచిన ఆర్సిబి ఉమెన్స్ జట్టుకి ఘన స్వాగతం పలికింది మెన్స్ టీం. అయితే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో టైటిల్ గెలిచిన ఆర్సిబి ఇక ఈసారి ఐపీఎల్ లో కూడా ఇది రిపీట్ చేస్తుందని అందరూ అనుకుంటున్నారు. కాగా ఇటీవల ఆర్సిబి అన్ బాక్స్ ఈవెంట్ లో మాట్లాడిన విరాట్ కోహ్లీ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కప్ గెలిచినప్పుడు మేము మ్యాచ్ చూస్తూనే ఉన్నాం. అప్పుడు బెంగళూరు అభిమానుల ప్రేమను ఫీల్ అయ్యాం. 11 మంది మాత్రమే కాదు బెంగుళూరు మొత్తం కప్పు గెలిచింది అన్నట్లుగా అందరూ సంబరాలు చేసుకున్నారు. ఇక ఇప్పుడు ఈ సంబరాలను డబుల్ చేసేందుకు మేము సిద్ధమవుతున్నాం అటు విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు. గత పదహారేళ్ళలో తాము ఎప్పుడూ ఇక్కడికి వచ్చిన టైటిల్ గెలవాలని దృఢ సంకల్పంతోనే బరిలోకి దిగాం. అందుకోసం ప్రతిసారి కూడా శాయ శక్తుల కృషి చేస్తూనే ఉన్నాం అంటూ కోహ్లీ తెలిపాడు. ఐపీఎల్ టైటిల్ తొలిసారి గెలిచిన ఆర్సిబి జట్టులో ఉండాలన్నది తన కోరిక. కూడా క్రియేట్ అవుతుందని అభిమానులు అనుకుంటున్నారు.

# ముంబై ఇండియన్స్ ఎంత కసితో ఉందో అర్థమవుతోంది: అశ్విన్

హార్దిక్ పాండ్యా నాయకత్వంలో ముంబై ఇండియన్స్ జట్టు ఆరో టైటిల్‌పై కన్నేసిందని టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తెలిపాడు. భారీ మొత్తం వెచ్చించి పాండ్యాను కొనుగోలు చేయడం చూస్తే.. టైటిల్ కోసం ముంబై ఎంతటి కసితో ఉందో అర్థమవుతోందన్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధికసార్లు విజేతగా నిలిచిన మొదటి జట్టు ముంబై అన్న విషయం తెలిసిందే. ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబైని గతేడాది చెన్నై సూపర్ కింగ్స్ సమం చేసింది. ఆరోసారి టైటిల్ నెగ్గాలనే లక్ష్యంతో ఈసారి ముంబై బరిలోకి దిగుతోంది. ఆర్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ%ాా% 'ముంబై ఇండియన్స్ జట్టు ఆరో టైటిల్‌పై కన్నేసింది. చాలా మంది కెప్టెన్సీ గురించి మాట్లాడుతున్నారు. అక్కని నేను మాత్రం ఆ విషయంపై స్పందించను. భారీ మొత్తం వెచ్చించి హార్దిక్ పాండ్యాను కొనుగోలు చేయడం చూస్తే.. టైటిల్ కోసం ముంబై ఎంతటి కసితో ఉందో అర్థమవుతోంది. ఒకవేళ హార్దిక్ బదులు రషీద్ ఖాన్‌ను తీసుకుంటే.. ఎవరూ ఇంతలా చర్చించరు' అని అన్నాడు. హార్దిక్ పాండ్యా తన ఐపీఎల్ కెరీర్‌ను ముంబై ఇండియన్స్‌తో ప్రారంభించాడు. 2015లో ముంబై తరఫున ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేసి.. మంచి ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు. ముంబై తరఫున 7 సీజన్లు ఆడిన హార్దిక్.. 2022 వేలంలో కొత్త ఫ్రాంచైజీ గుజరాత్ టైటాన్స్‌లోకి వెళ్లాడు. తన అద్భుత సారథ్యంతో




గుజరాత్ జట్టుకు తొలి ప్రయత్నంలోనే టైటిల్ అందించాడు. 2023లో రన్నరప్‌గా నిలిపాడు. ఐపీఎల్ 2024కు ముందు ముంబై జట్టులోకి తిరిగి వచ్చాడు. రోహిత్ శర్మ స్థానంలో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఈ సీజన్‌లో ముంబైకి కప్ అందించాలని హార్దిక్ చూస్తున్నాడు. ఐపీఎల్ 2024లో ముంబై తన తొలి మ్యాచ్‌లో మార్చి 23న గుజరాత్‌తోనే తలపడనుంది.

## యాక్షన్ నేపథ్యంలో తలకోన మూవీ



అక్షర క్రియేషన్ పతాకంపై నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్ రెడ్డి నిర్మాతగా అప్సరా రాణి ప్రధాన పాత్రలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం 'తలకోన'. ఈ చిత్రం అన్ని హంగులు పూర్తి చేసుకుని మార్చి 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ హైదరాబాద్ ఫిల్మ్ ఛాంబర్‌లో బుధవారం ప్రీ రిలీజ్ వేడుక ను నిర్వహించింది. నిర్మాతలు రామసత్యనారాయణ, సాయి వెంకట్, డిఎస్ రావు.. హీరో రమాకాంత్, డిస్ట్రిబ్యూటర్ పార్థ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. మా హీరోయిన్ అప్సరా రాణి ఇప్పటివరకు చేయని వెరైటీ కథ ఇది. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ నేపథ్యంలో సాగే ఈ కథాంశం మొత్తం ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండబోతోంది. అయితే ఫారెస్ట్ అనగానే కేవలం ప్రకృతి అందాలే కాదు.. అందులో ఇంకో కోణం కూడా ఉంటుందని చూపించాం. అదే విధంగా పాలిటిక్స్, మీడియాను సైతం మిక్స్ చేసి చూపించడం జరిగింది. అందుకు తగ్గ టీమ్‌ను, టెక్నికల్ టీమ్‌ను కూడా సినిమాకు తీసుకోవడం జరిగింది. ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌ని మార్చి 29న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం.. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. దర్శకుడు నగేష్ నారదాసి మాట్లాడుతూ.. అప్సరా రాణిని చూస్తే కశ్మీర్ యాపిల్‌లా కనిపిస్తుంది. కానీ ఈ సినిమాలో తను కశ్మీర్ మిర్చిలా నటించింది. వెరైటీ స్టోరీ ఇది. షూటింగ్ తలకొనలో అద్భుతంగా జరిగింది. మా సినిమా తప్పక విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను. మా లాంటి చిన్న సినిమాలకు సరైన షోస్ ఇచ్చి సినిమాలను బ్రతికించాలని ఈ సందర్భంగా

కోరుకుంటున్నానని తెలిపారు. హీరోయిన్ అప్సరా రాణి మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఈ చిత్రం డెఫినెట్‌గా ఓ మైలురాయిగా నిలుస్తుంది. నేను ఇంత వరకు చేయని ÷ట్స్ ఈ చిత్రంలో చేయడం జరిగింది. మాస్ అండ్ క్లాస్ ఆడియన్స్‌కు కావలసిన అన్ని అంశాలు ఈ చిత్రంలో ఉన్నాయి. కచ్చితంగా ఈ సినిమా హిట్ అవుతుందని ఆశిస్తున్నానని తెలిపారు.

## శ్రీవారి దర్శనం అంటే ఎంతో ఇష్టం
### నటి జాన్వీకపూర్ వెల్లడి



శ్రీదేవి కుమార్తె, బాలీవుడ్ యువనటి జాన్వీకపూర్ కు దైవభక్తి మెండు. తరచూ ఆమె తిరుమల సందర్శిస్తుంటారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని మార్చి 6న స్నేహితులతో కలిసి తిరుమల స్వామి సేవలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను ఒరీ తాజాగా నెటిజన్లతో పంచుకున్నారు. తిరుమల టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు. ఆమెతోపాటు స్నేహితులు శిఖర్ పహారియా, ఒరీతో కలిసి అలిపిరి నుంచి కాలి నడకన శ్రీవారి సన్నిధి చేరుకున్నారు. మధ్యలో మోకాళ్ల పర్వతం దగ్గర ఆమె కొంతదూరం మోకాళ్లపై నడిచారు. తదుపరి స్వామిని దర్శించుకున్నారు. ఈ విషయాన్ని జాన్వీ స్నేహితులు శిఖర్, ఒరీ ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఓ వీడియో ద్వారా చెప్పారు. తిరుమల అడ్వెంచర్ టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు.చెన్నైలోని జాన్వీ నివాసం నుంచి కారులో మూడు గంటలు ప్రయాణించి తిరుపతి చేసుకున్నామన్నారు. అనంతరం జాన్వీ బంధువులతో కలిసి నడక దారిన తిరుమల చేరుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జాన్వీ మాట్లాడుతూ 'ఇప్పటికి 50సార్లు తిరుమల వచ్చి శ్రీవారిని దర్శించుకున్నానని, ఈ దేవాలయం అంటే తనకు ఎంతో ఇష్టమని జాన్వీ చెప్పారు. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. బుధవారం ఈ సినిమా అట్టహాసంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమం అనంతరం జాన్వీకపూర్, ఆమె తండ్రి బోనీ కపూర్, ఇతర చిత్రబృందం రామ్‌చరణ్ నివాసంలో సందడి చేశారు. చరణ్‌తో సరదాగా మాట్లాడారు. దీనికి సంబంధించిన ఫొటోలను జాన్వీ ఇన్‌స్టాలో షేర్ చేశారు.

## అల్లు అర్జున్‌కు 25 మిలియన్ల ఫ్యాన్స్ ఫాలోయింగ్



స్టార్ హీరో అల్లు అర్జున్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మామూలుగా లేదు. 'పుష్ప' సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో అభిమానులను సొంతం చేసుకున్నారు. సోషల్ మీడియాలోనూ ఈ ఐకాన్ స్టార్‌ను కోట్ల మంది ఫాలో అవుతున్నారు. తాజాగా ఇందులో బన్నీ సరికొత్త రికార్డును సొంతం చేసుకున్నారు. తన ఇన్‌స్టాలో ఫాలోవర్స్ ఏకంగా 25 మిలియన్లకు చేరుకున్నారు. ఇంతమంది ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న తొలి దక్షిణాది నటుడు అల్లు అర్జున్ కావడం విశేషం. ఆ తర్వాత స్థానంలో విజయ్ దేవరకొండ (21.3 మిలియన్లు), మూడో స్థానంలో రామ్ చరణ్ (20.8) ఉన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ బన్నీ పోస్ట్ పెట్టారు. 'ఎప్పటికీ కృతజ్ఞతలు'అని రాసుకొచ్చారు. దీంతో అభిమానులు ఖుష్ అవుతున్నారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప2'లో నటిస్తున్నారు. ఘన విజయాన్ని అందుకుని అవార్డులను సొంతం చేసుకున్న 'పుష్ప'కు సీక్వెల్‌గా 'పుష్ప 2'కు తెరకెక్కుతోంది. రష్మిక కథానాయిక. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. దీని షూటింగ్ యాగంటిలో జరుగుతోంది. అక్కడ హీరోహీరోయిన్లపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. భారీ అంచనాల మధ్య ఆగస్టు 15న విడుదల కానుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ ఈ సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. 'మొదటి భాగంతో పోలిస్తే ఈ చిత్రంలో పాత్రలు వాటి మధ్య సంఘర్షణ మరింత బలంగా ఉంటుంది. ముఖ్యంగా పుష్పరాజ్, భన్వర్ సింగ్ షెకావత్‌ల క్యారెక్టరైజేషన్, తెరపై వాటి ఎగ్జిక్యూషన్, వారికి ఎదురయ్యే పరిస్థితులు థ్రిల్లింగ్‌గా ఉంటాయి. ఈ సినిమా తర్వాత చాలా ఆసక్తికర ప్రాజెక్ట్‌లు వరుసలో ఉన్నాయి' అని పేర్కొన్నారు.

## లంబసింగి దివి అందాల ఆరతబోత



తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ ఇంట్లోకి వెళ్లిన తరువాత నటి దివికి మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. మెగాస్టార్ చిరంజీవి దివికి ప్రసంశలు ఇవ్వటమే కాకుండా, బిగ్ బాస్ షో్గ ÷నైల్ కి ప్రత్యేక అతిథిగా హాజరయి దివికి తన చిత్రంలో ఒక మంచి పాత్ర ఇస్తాను అని అన్నారు. తాను అన్నమాటకి తిరుగులేదని అందుకు తన సినిమా 'గాడ్ ఫాదర్' లో దివికి ఒక మంచి పాత్ర కూడా ఇచ్చారు. ఆ సినిమా తరువాత దివి చిన్న చిన్న పాత్రలు చేస్తూ ఈమధ్యనే విడుదలైన 'లంబసింగి' అనే సినిమాలో కథానాయిక పాత్ర పోషించింది. ఈ సినిమా అరకు దగ్గర వున్న లంబసింగి గ్రామ నేపథ్యంలో వచ్చిన సినిమా. ఇందులో దివి ఆ వూర్లో ప్రజలందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ, సహాయం చేస్తూ, ప్రజల తరపున ప్రశ్నిస్తూ తన తండ్రితో అదే వూర్లో జీవనం సాగించే పాత్ర. అదే వూరికి కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగంలో జాయిన్ అయిన ఒక అబ్బాయి దివిని చూసిన మొదటి క్షణంలోనే ప్రేమించేస్తాడు, ఆమెనే పెళ్లి చేసుకోవాలని అనుకుంటాడు. ఆమె సాధారణ యువతి, ఆమె ఆ వూర్లో ప్రజలకి తన వంతు సాయం చేస్తూ, ముఖ్యంగా వైద్యంలో అక్కడ ఆసుపత్రిలో సేవలు చేస్తూ ఉంటుంది అనుకుంటాడు. ఆ కానిస్టేబుల్ పనిచేస్తున్న ఆ వూరు పోలీసు స్టేషన్ పై ఒకరోజు నక్సలైట్స్ వచ్చి దాడిచేసి స్టేషన్ లో వున్న తుపాకులను పట్టుకొని పారిపోతారు. అప్పుడు డ్యూటీలో లో ఆ కుర్ర కానిస్టేబుల్ వాళ్లలో దివి ఉండటం చూసి షాకవుతాడు. సాధారణంగా, మామూలుగా కనిపించే యువతీ ఒక నక్సలైట్ అని తెలుసుకొని, అతను ఏమి చేసాడు, చివరికి ఏమైంది అనేది ఆ సినిమా కథాంశం. దివి పాత్రలో రెండు వైవిధ్యమైన కోణాలున్నాయి. ఈ సినిమాలో ఆమె మేకప్ ఏమీ లేకుండా నటించడమే కాకుండా, తన నటనతో అందరినీ మెప్పించింది, ప్రశంశలు కూడా పొందింది. ముఖ్యంగా నక్సలైట్ గా దివి చేసిన పాత్ర అందరినీ మెప్పిస్తుంది.కథానాయిక గా ఎదిగిన దివికి ఈ 'లంబసింగి' సినిమాతో ఇంకా మంచి పాత్రలు వస్తాయని అనుకుంటున్నారు. ఆమె తన సాంఘీక మాధ్యమంలో పెట్టిన తన ఫోటోలు. సాగర తీరంలో తన అందాలను ప్రదర్శిస్తూ వున్న ఫోటోలను ఆమె పోస్ట్ చేసింది. ఆ ఫోటోలకి నెటిజన్స్ కామెంట్స్ కూడా బాగా ఇస్తున్నారు. ఒక నెటిజెన్ అయితే 'దివి లో పుట్టల్సింది దారి తప్పి భువి లో పుట్టినవే నువ్వు' అని ఒక కామెంట్ పెట్టారు. దివి చీరలో తన అందాలను సముద్ర తీరంలో ప్రదర్శించిన ఫోటోలను అభిమానుల కోసం పెట్టారు, అవి ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.



## రెండు చిత్రాలను లైన్‌లో పెట్టిన సూర్య

ఈ యేడాది హీరో సూర్య నటించే రెండు చిత్రాలు ప్రేక్షకుల ముందుకురానున్నాయి. వీటిలో ఒకటి 'కంగువ'. చిరుత్తై శివ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది. ప్రస్తుతం చివరి దశ నిర్మాణ పనులను శరవేగంగా జరుపుకుంటోంది. ఈమూవీని జూన్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆ తర్వాత సుధా కొంగర దర్శకత్వంలో సూర్య నటించే 43వ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాకు 'పురనానూరు' అనే టైటిల్‌ను ఖరారు చేయగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించనున్నారు. సూర్య – సుధ కొంగర కాంబినేషన్‌లో వచ్చిన 'సూరరైపోట్రు' ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రాజెక్టు మాత్రం కాస్త ఆలస్యంకానుందని హీరో సూర్య అధికారికంగా వెల్లడించారు. అయినప్పటికీ ఈ యేడాది ఆఖరునాటికి ఈ సినిమా థియేటర్లలోకి వస్తుందని కోలీవుడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ నిర్మాణ పనులు జరుపుకుంటోంది. అలాగే, హిందీలో కూడా సూర్య నటించే 'కర్ణ' ప్రాజెక్టును కూడా పూర్తి చేయాలన్న ఆలోచనలో సూర్య ఉన్నారు. కాగా.. 'కంగువ' మూవీ టీజర్‌ను మంగళవారం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్ మంచి స్పందనను రాబట్టుకుంటూ.. సినిమాపై క్రేజ్‌ని పెంచేస్తోంది. సూర్య కెరీర్‌లో మరో వైవిధ్య చిత్రంగా ఈ 'కంగువ' నిలుస్తుందనే ఫీల్‌ని ఈ టీజర్ కలిగిస్తోంది. అందుకు నిదర్శనం.. ఈ టీజర్ విడుదలై రెండు రోజులు అవుతున్నా.. ఇంకా టాప్‌లోనే ట్రెండ్ అవుతుండటం.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**